Reg No. 1118

విడివత్రిక అణ్ణర.

ఆంధ్రపత్రిక

316104

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, TUESDAY, 27-6-1944 No. 75

విటెబిస్కు చక్రబంధం

బొబ్రూయిస్కు వద్ద శత్రు తిరోగమనం

మాస్కో, జూన్ 25:

వైటెబిస్కులో జర్మనులకేటి కేంద్రస్థలమును విటెబిస్కును రష్యనులు చుట్టుముట్టి యున్నారని రాయిటరు ప్రత్యేకవిలేఖరి చెబుతున్నాడు.

ఆ నగర పీఠములలో పోరాటం సానుతోదరిన్నీ, అయిదు జర్మను పదాతి దళాలు చక్రబంధంలో చిక్కుకొన్నాయనిన్నీ యీరాత్రి సోవియటు ప్రకటన చెబుతోంది.

బెంగాల్ గవర్నర్ చర్య ఖండన

ఫజ్లుల్‌హక్, శ్యాంప్రసాద్ ముఖర్జీగారల ప్రకటన

కలకత్తా, జూను 25: శాసనసభను సమాప్తిచేయడంలో, గవర్నరు చర్యను ఖండిస్తూ-ఫజ్లుల్‌హక్, శ్యాంప్రసాద్ ముఖర్జీగారలు ఈవిధంగా ప్రకటించారు: "ఈయన ఇక్కడకు వచ్చినతర్వాత ఇంత త్వరలో పార్టీ రాజకీయాలలో జోరబడి ఒకపక్షం వహించడం శోచనీయం. యూరపియన్లమద్దతుతో ఇప్పటి మంత్రివర్గానికిగల మెజారిటీ అత్యల్పం.

"గవర్నర్ చేయదగినపనులు రెండే పరిపాలనా దక్షతలేదని తేలిందగనక ఖన్. నజీముద్దీన్‌గారిని రాజీనామా పెట్టమని కోరడం ఒకపద్ధతి. రెండోపద్ధతి అసెంబ్లీని తిరిగి సమావేశంజేయించి మంత్రులపై విశ్వాసరాహిత్య తీర్మానాలు చర్చించనీయడం.

"గవర్నర్ ఈరెంటిలో ఏదో ఒక పని చేసివారికా ప్రజలు ఆయనచర్యను ఖండిస్తూ, సభలు జేయువలెను" పై ప్రకటన పై కిరణశంకరరాయ్, సాముద్దీన్ అహ్మద్, షేకు చంద్రనాస్కర్, సంతోషకుమార బాసుగారలుకూడా సంతకాలు పెట్టారు.

మాచ్‌ఖండు ప్రాజక్టు

ఒరిస్సాకు అనుకూలమే అని ప్రధాని ప్రకటన

కటకం జూను 24: ఒరిస్సా ప్రభుత్వం వారు మాచిఖండు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము గూర్చి యిట్లు ప్రకటించుచున్నారు:—కొరాపుట్టి విశాఖపట్నంజిల్లా పరిసరాలందున్న డుడుమా జలపాతం గూర్చి అనేకవిధములగు ప్రకటనలు విమర్శలుపడుచున్నవి. ఒరిస్సా అసెంబ్లీలో మార్చినెలలో యీవిషయమై అడ్జర్నమెంటు ప్రతిపాదన చర్చింపబడి ఉపసంహరించుకొనబడెను. మదరాసు ప్రభుత్వంతో ఒకంబడేముందుగా అసెంబ్లీలో చర్చకు అవకాశమిత్తునని ప్రధాని అపుడు చెప్పియుండెను.

28-2-44 తేదీన మదరాసులో మదరాసు ఒరిస్సా జయపురం సంస్థానప్రతినిధులు సంప్రదించినపుడు గాపించిన సూచనలు యిపుడు యీ ప్రభుత్వ విచారణయందున్నవి. ఏ విషయం యింకా ఒప్పుకోలేదు.

ఎటువంటి స్కీముకి అంగీకరించినా అది ఒరిస్సాకు ఓడ్రులకు నష్టదాయకంగా ఉండనట్లు ప్రభుత్వం వారు చూతురు. శాసనసభను కూడ సంప్రదించెదరు.

కాని, యీస్కీము ఒరిస్సాకు లాభించాలంటే అందు తయారయే విద్యుచ్ఛక్తి విరివిగా ఉపయోగించుకొనే పరిశ్రమలు ఒరిస్సాలో స్థాపించాలి దానిపైనే స్కీము ఆధారపడియుండును. కనుక పారిశ్రామికులు పెట్టుబడి దారులు యీవిషయం గమనించాలని ప్రభుత్వంవారు హెచ్చరిస్తున్నారు. అ. ప్రె.

గోదావరీస్ మిశ్ర పర్లాకిమిడి వివాదం

కటక్, జూన్ 25:—గోదావరీస్ మిశ్రగారి ప్రకటనను ఖండిస్తూ పర్లాకిమిడి మహారాజాగారు ఇలా ఒక ప్రకటన చేశారు.

"జయపూర్ ఎస్టేటు మాచిఖండ్ ప్రాజెక్టు సంగతి మిశ్రగారు ప్రస్తావన చేశారు. ఇది ఇంకా మద్రాసు, ఒరిస్సాప్రభుత్వాలమధ్య సంప్రతింపులలో వున్నది. నేను దీని విషయమై ఏవిధమైన అభిప్రాయాలను నిర్ధారణగా కలిగివుండలేదు. అసెంబ్లీలో నేనే మాటలు చెప్పాను." దీనిన్యాయవిషయంలో, ఆహారపరిస్థితి సందర్భమై మిశ్రగారు ప్రకటించింది సత్యదూరమని మహారాజాగారు వాపస్సున్నారు.

నవాబ్ బహదూర్ యార్జంగ్ మరణం

హైదరాబాద్, జూన్ 25: నవాబ్ బహదూర్ యార్జంగ్‌గారు నేడు గుండె నిల్చిపోయి, చనిపోయిరి. న్యాయమూర్తి హకీం అలీఖాన్‌గారి మిత్రులో సంతాపగా యార్జంగ్‌గారికి గుండె నిల్చిపోయింది ఈయన వయసు 41. సంస్థాన ముస్లీములకు ఈయన అధ్యక్షులు.

స్మాలెంస్కునుండి మింస్కుకు వెళ్లే రోడులో ప్రధానపట్టణమగు బారిసావు అను స్థలంవద్దకు యుద్ధరంగం మారుతున్నది. ఈ పట్టణం విటెబిస్కుకు 90 మైళ్లు ఆగ్నేయంగా నున్నది. తూర్పురంగాన జర్మనుల ప్రబలరక్షణ శ్రేణిగానుండిన యీస్థలంమీదికి రష్యన్‌దళాలు మూడు పాయలుగా దెబ్బతీస్తున్నయి. జర్మనులు యిక్కడి పోరాటంలో అపారనష్టాలకు పాలగుచున్నారు.

బొగుషేవుస్కు ఆక్రమణ

మాస్కో, జూను 26: సోవియటు అనుబంధ ప్రకటన యిలా దెలుపుతోంది. విటెబిస్కు దక్షిణంగా మనసేనలు బొగుషేవుస్కు అను రైల్వే జంక్షనును సెనోనో అనే పట్టణమును ఆక్రమించుకొన్నాయి. అసంపూర్తిగా తెలిసిన లెక్కల ప్రకారం యిక్కడ రెండురోజుల పోరాటంలో 8 వేలకుపైగా శత్రుసైనికులు చంపబడిరి. 700 పైగా ఖయిదీలు దొరికారు.

బొబ్రూయిస్కువద్ద శత్రు తిరోగమనం

బొబ్రూయిస్కు మార్గాన గల జర్మను రక్షణలను సోవియట్లు భేదించారని మార్షలు స్టాలిన్ ప్రకటన మరొకటి చెబుతోంది. ఇక్కడ జర్మనులు ఉపసంహరించినలాగున జర్మను వార్తాసంఘం ప్రకటించెను.

స్టిస్లావువద్ద శత్రుశ్రేణిలో గండి

స్టిస్లావువద్ద రష్యాసేనలు శత్రుశ్రేణిలో గండికొట్టినయి. మనవారు మిన్స్కులావు పశ్చిమాన ప్రోన్యాదనిదాటి మొగిలేవు పరివేష్టించియున్న రక్షణ శ్రేణిలో చొచ్చుకొని పోయారు. ఇక్కడ జరిగిన మూడు రోజుల యుద్ధంలో సోవియట్లు చాసీనియంకా రెండువందలకుపైగా జనావాసములను పట్టుకొన్నారు.

పోలోనికా మిత్రవశమైనది

కెనెల్రింగు సేనాని రిజర్వుదళాలను ఉరికిస్తున్నాడట

లండన్, జూన్ 25:—అల్బా ఎదురుగా జర్మను కోస్తారక్షణలలో ముఖ్యస్థానపరమైయుండిన పోలోనికాను మిత్రసేనలు ఆక్రమించాయని మిత్రయుద్ధ కార్యాలయ ప్రకటన దెలుపుతోంది.

140 మైళ్ల పొడువునగల ఇటాలియన్ యుద్ధరంగంలో శత్రు నిరోధం ఎక్కువగుచున్నప్పటికి జవరలు అలెగ్జాండరు సేనలు నిలుకడతో ముందంజవేస్తున్నయి. మిత్రపురోగమనాన్ని అడ్డే ఉద్దేశ్యంతో కెసెల్రింగు సేనాని తన రిజర్వుదళాలను యుద్ధరంగానికి ఉరికిస్తున్నాడు.

పంచమసేన టాంకులు కాల్బలాలు ఇటలీ పశ్చిమరంగాన కెసెల్రింగు సేనలను పరుకకు పెట్టివేస్తున్నయి. జవరలు క్లార్కు దళాలు మంచి అనకూలప్రదేశాలనుండి శత్రు దళాలను లేవగొట్టి యిపుడు పైసా, ప్రాటెర్న అను నగరాలకు 10 మైళ్ల చేరువగానున్నయి - ఒకపాయ పైసా వైపున మరొక సేన ఫారెన్సవైపునడుస్తున్నాయి.

సాలెర్నో యుద్ధానంతరం యింతవరకు పంచమసేనకు 86 వేలకుపైగా శత్రుసైనికులు ఖైదీలుగా చిక్కియున్నారు - పెద్రోలా, టొర్నెల్లో అను గ్రామాలు మిత్రవశమైనవి:

ఇంగ్లాండుపై కొత్తరకం శత్రువిమానాలు

లండను, జూను 26: సారథులు లేని కొత్తరకం శత్రువిమానాలు నిన్న రాత్రి కూడా దక్షిణ ఇంగ్లాండు మీద కిచ్చాయి. ఆస్తి ప్రాణనష్టాలు సంభవించాయి.

మోగాంగ్‌లో మిత్రసేనల ప్రవేశం

సింహళం, జూను 26:— తూర్పుదిశను బాహ్యరక్షణం ఛేదించి, మోగాంగ్‌పట్టంలో మిత్రసేనలు ప్రవేశించటం, ఇంఫాల్, కొహిమా రంగాల్లో శత్రువును అన్వేషించుటంటూ పోయి కొట్టిరావటం, విష్ణుపూర్ రంగాన శత్రుటాంకు దళంపై విమానదళం దెబ్బతియ్యటం - ఇవీ ఇవాళ బర్మాయుద్ధ విశేషాలు.

ఆగ్నేయ ఆసియాకమాండు ప్రకటన ఇట్లా చెబుతోంది: వైనాసేనలు, లెంపేసేనలు మోగాంగ్ ప్రవేశించినయి తూర్పు దిశన చిండిట్లు బాహ్యారక్షణాలను ఛేదించారు. బ్రిటిషుసేనలు గుర్ఖాసేనలు స్టేమన్ కు నదిపైవున్న రైల్వేవంతెనకు మధ్య రైల్వేను పట్టుకున్నారు. మరికొందరు వైనా సైనికులు పట్టణం దక్షిణభాగానికి వచ్చారు. ఇంకా కొందరు ఉత్తరాగ్రానికి వచ్చారు. చాలా సామగ్రి పట్టుబడింది కాబేంగ్‌నుంచి వచ్చేసేన ముందడుగు వేస్తోంది.

మిట్కినా రంగంలో శత్రుస్థిరంగుల నెదిర్చి మెయింగా రస్తావెంట దక్షిణముఖంగా అమెరికన్ సేనలు అడుగువేస్తున్నయి. మరికొన్ని సేనలు రాధాపూర్ రస్తాదాటి సంప్రాబం, మోగాంగ్ జంక్షనుకు ఒక మైలులో వున్నయి.

ఇంఫాల్ వుత్తరాన 20, 30 మైళ్లు కొండల్లోకి, కొహిమా తూర్పున కొండల్లోకి జపానువాళ్లు కనికిస్తారేమోనని మిత్రసైనికులు వెదుకుకొంటు జెర్లారు. అక్కడక్కడ శత్రుసేనలు తారసిల్లినయి. సంఘర్షణలుకూడా జరిగినయి. బిషణ్‌పూర్ రంగాన సిల్చార్‌రస్తాపై ఒక "రోడ్డు బ్లాకు"ను తీస్తున్నాం. శత్రుటాంకుదళం కనిపించగా మరవిమానదళంపోయి దాని నెత్తినే నూటిగా బాంబులువేసివచ్చింది. ఆకాశాన్‌లో గస్తీసేనలు చురుకుగ పని చేస్తున్నయి.

అమెరికా అధ్యక్షుని ఎన్నిక: రిపబ్లికన్ అభ్యర్థి

చికాగో, జూను 25: న్యూయార్కు గవర్నరైన థామస్ డ్యూయీగారిని అమెరికా అధ్యక్షు ఎన్నికకు రిపబ్లికన్ అభ్యర్థిగా పేరతెరిని ఇవాళ నిర్ధారణగా తేలిపోయింది. చాలా కమిటీలు ఆయనకే తమ మద్దతును సూచించినట్ట.

పెసిఫిక్‌నౌకాయుద్ధం- శత్రునష్టాలు

మరొక అంచనా

వాషింగుటన్, జూను 25: మారియానాలు, బోనిన్ దీవుల రక్షణకై శత్రు నౌకాబలాలు జరిపిన యుద్ధంలో శత్రువుకు యీ క్రిందినష్టాలు కలిగాయని అడ్మిరలు నిమిట్టు ప్రకటన దెలుపుతోంది. 747 శత్రువిమానాలు ధ్వంసమైనవి. 30 నావలు మునిగిపోయెను. 51 నావలు చెడినవి. మరి రెండు నావలు బహుశా మునిగియుండును. 18 పడవలు నాశమైనవి. (రాయిటరు)

సిల్చార్ రస్తాపై హెచ్చు శత్రుసంచలనం

బర్మారంగసమీక్ష

న్యూఢిల్లీ, జూను 25:—బర్మా యుద్ధంలో గతవారం జరిగిన సంఘటనలను ఒక్కసారి ఆకళింపు చేసుకుందాం. ముందుమాట వర్షాలు యుద్ధానికి ఆటంకం అయినా యుద్ధంమటుకు ఏవిధంగా కష్టిఆగలేదు వానకురుస్తూన్నా స్టిల్వెల్ సేనలు వుత్తర బర్మాలో పురోగమనం ఆపలేదు. కన్నుమిన్నూ కనిపించకుండా వానకొట్టింది అయినా మణిపూర్ రస్తాన, రెండు శత్రుసేనలను తరుమగొట్టి శత్రువ్యూహాన్ని భగ్నంచేశాం. మళ్లీ అటుతిరిగి ఇటు తిప్పకుండా కొహిమానుంచి శత్రువు అడెపోతపోవలసి వచ్చింది. "కొహిమాపట్టేసుకున్నాం. ఇంఫాల్ పని ఇక ఘడియల్లోనే. వచ్చేస్తున్నాం ఢిల్లీపైకి" అని ఆప్పుడు శత్రువు ప్రగల్భాలు కొట్టాడు. ఇప్పుడో-"వుత్తర రంగంలో మావ్యూహాం సెర్వేరలేదు. విధిలేక ఓడిపోవలసివచ్చింది" అంటున్నాడు. వాడికీవారం మరచిపోని దెబ్బలు రెండు తగిలాయి. మూడునెలలు ముట్టడిలోవున్న మణిపూర్ రస్తాకు మనం మోక్షం ఇప్పించటమూ 7 రోజులు ముట్టడివేసి కొమాయాంగ్‌ను పట్టుకోవటమూ, మిట్కినాతోసహ ఘోరంగా యుద్ధం జరుగుతూనే వుంది. మోగాంగ్‌కు రోజురోజుకు ముంచుకు వస్తోంది. చాలాకాలం శత్రుసైనిక కేంద్రాలైన టియాంజ్, జిన్‌లుగూడా మిత్రవశమైనయి.

పాలెల్ రంగాన చాలా యుద్ధం జరుగుతోంది. స్కాగీకొండ పశ్చిమాన శత్రువు బాగా బలంగా కూర్చున్నాడు. బిషణ్‌పూర్ రంగమంతా వరదలమయమైపోయింది. ప్రస్తుతం గస్తీ చర్యలే కనిపిస్తున్నయి. శత్రువు కొన్ని కొత్తసేనలతెచ్చి సిల్చార్‌రస్తాపై కూర్చున్నాడు. 20 విమానాలతో వచ్చి పాలెల్‌రంగంపైనా, బిషణ్‌పూర్‌రంగంపైనా దెబ్బ తీసిపోయాడు.

ఆరకాన్ రంగంలో వానలవల్ల సంరంభం అంతగా సాగలేదు. ఒకచిన్న శత్రుసేన టాంగ్ బజార్ చేరింది. కాని దాన్ని నష్టాలు పాజేసి తరుమగొట్టేశాం.

మౌంట్ బాటన్ అభినందనం

కాండీ, జూన్ 26: మణిపూర్ రస్తా యుద్ధవిజయ సందర్భాన మిత్రసేనలకు మౌంట్ బాటన్ ప్రభువు ఈ క్రింది అభినందన సందేశం పంపాడు: మణిపూర్ రస్తాకు విమోచన కలుగజేసి నందుకు మీ కభివందనం. మనపై దెబ్బతీసిన రెండేళ్లనుంచీ ఇంత పెద్ద దెబ్బ శత్రువు ఎప్పుడూ కొట్టలేదు. ఈ దఫా మన విమానదళ సహాయంతో వాణ్ణి నిలువనీంచటమే గాకుండా, మరచిపోకుండా ఓడించి పంపించాం. ఇండియాపై దండయాత్రవచ్చి, స్టిల్వెల్ సేనల నష్టయిత్నాల భేదిద్దామని సంకల్పించాడు. ఈ ప్రదేశం ఎంత గహనాతిగహనమైందో చూసినవాళ్లకూ, దెబ్బతిన్నవాడికే తెలుసు. దారుణమైన వర్షాల్లో శత్రుకోర్చి శత్రువు నెదిర్చి విజయాన్ని చేశారు. ఇంఫాల్ తూర్పున, దక్షిణాన ఇంకా శత్రుసేనలు సంరంభం సాగిస్తూనేవున్నయి. వాళ్లను తరిమేదాకా నిద్రపోకండి."

ఛెర్బోర్గ్‌నగరం పతనమైనదా?

మూడు దిశలనుంచి అమెరికన్‌సేనల ప్రవేశం

జర్మన్ యుద్ధఖైదీలను కాల్చి చంపుతున్నందుకు నాజీల హెచ్చరిక

లండన్, జూను 25: చెర్బోర్గ్ పట్టణాన్ని అమెరికను సేనలు ఆక్రమించినవని ఒక అమెరికను రేడియో ప్రకటనకర్త నార్మండీనుంచి ఈ రోజు ఉదయం తెలియజేశాడు.

అమెరికన్‌సేనలు నగరాన్ని పట్టుకోవడంలో జయించినవనే అనుకోవచ్చునని ఆదివారం రాత్రి జర్మను వార్తాసంస్థ ప్రచురించింది.

మిత్ర బలాధిక్యత: జర్మన్ ప్రకటన

ఆయుధబలంలో, విమానబలంలో మిత్రసేనలదే పైచెయ్యిగా వున్నది కాబట్టి, ఛెర్బోర్గ్‌ను అమెరికనుసేనలు ఈరోజు వశపరచుకున్న దనుకోడానికి అవకాశం కనిపిస్తున్నదని కూడా ఇదే జర్మనుప్రకటన తెలియజేస్తున్నది.

ఛెర్బోర్గ్‌పట్టణం పతనమవుతుందని అనుక్షణం అనుకుంటున్న విషయమేనని, ఐతే జర్మను వార్తాసంస్థ చేసిన ప్రకటన అధికారపూర్వకంగా ధృవపడడం లేదని 'సుప్రీమ్' కార్యాలయంలో తెలియవస్తున్నది.

పరస్పర విరుద్ధ ప్రకటనలు

ఛెర్బోర్గ్ పతనమైనట్లు ధృవపరిచే వార్త వస్తుందేమోనని ఆదివారం అర్ధరాత్రివరకు 'సుప్రీమ్' కార్యాలయం ఎదురుచూసింది. ఒక అమెరికను రేడియోప్రతినిధి పట్టణం పతనమైందని ప్రకటిస్తే, మరొక రేడియోప్రతినిధి అదే సమయంలో అమెరికనుసేనలు పట్టణాన్ని ఆక్రమిస్తున్నవని తెలియజేశాడు.

ఆదివారం మధ్యాహ్నం ఛెర్బోర్గ్ రేవు పతనమైందనీ, ఛెర్బోర్గు ముఖద్వారంలో అతిభీకరమైన యుద్ధం జరుగుతున్నదనీ జర్మను రేడియో ప్రకటన తెలియజేస్తున్నది.

మిత్ర ప్రవేశం

ఒక అమెరికన్ సైనికదళం ఛెర్బోర్గులో ప్రవేశించిందనీ రేవుస్థానానికిఇంకా కొన్నికందల గజాలదూరంలో ఈ దళం వున్నదనీ ఛెర్బోర్గు పరిసరాలలో వున్న రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. జర్మను ఫిరంగులు విపరీతంగా అగ్నివర్షం కురిపిస్తున్నప్పటికీ వీధితర్వాత వీధినిదాటి మిత్రసేనలు పట్టణంలోకి చొచ్చుకుపోయినట. నగర ప్రాంగణంలో ఒక జర్మన్‌కోటస్థానంపై తెల్ల జెండాను శత్రుసేనలు ఎత్తివని కూడా రాయిటర్, విలేఖరి వ్రాస్తున్నాడు.

అమెరికనుటాంకులు నగరంలోకి చొచ్చుకు వస్తున్నప్పటికీ జర్మను ఫిరంగి దళాలు వాటిని అరికట్టలేక పోయినవని జర్మనుప్రకటన. అక్టివిల్లీ దిశనుంచి అమెరికన్ సేనలు ఈ పట్టణానిజరిపి నగరంలో ప్రవేశించినవనీ జర్మనులు తమవద్దవున్న మందుగుండు సామగ్రి అయిపోవు వరకూ పోరాడారనీకూడా ఇదే ప్రకటన తెలుపుతున్నది.

అమెరికను సైనికదళం ఛెర్బోర్గులో ప్రవేశించినప్పుడు, జర్మనులు ప్రతిఘటిలో ఘోరంగా ప్రతిఘటించారు. నగరాన్ని రక్షించే దూరాలో దుర్గాన్ని భస్మీపటలం చేసి జర్మనులు తిరోగమించారు.

ఛెర్బోర్గు పట్టణ సమీపంలోని నీత భూమి మిత్రసేనల వశపడిందనీ, తూర్పు, పశ్చిమ, దక్షిణదిశలనుంచి పట్టణంలోకి మిత్రదళాలు విజృంభించినవనీ సుప్రీమ్ కార్యాలయ ప్రకటన.

ఛెర్బోర్గు ద్వీపకల్ప తూర్పుభాగంలో ఉత్తరదిశగా సముద్రం తీరంపైకి అమెరికనుసేనలు సాగించిన పురోగమనం ఫలితంగా కత్తెరబోయలో చిక్కుబడిన జర్మను సైనికుల సంహార కార్యక్రమం ప్రారంభమైపోతున్నది.

కేన్‌కు ఈశాన్యంగా జర్మనుసేనలు జరిపిన ఎదురుదాడులను బ్రిటిషు కెనడియనుసేనలు తరిమివేసినవి. దొంగచాటుగా జొరబడడానికి జరిగిన శత్రుయత్నాలు కూడా విఫలమైనవి. హాటాన్-టిల్లీ-ఫాంటినే త్రికోణంలో స్థానిక సంఘర్షణలు జరుగుతున్నవి. 15-వ నాంబ్రియన్ దళం ఇక్కడ పోరాడుతున్నది.

బ్రిటిషు యుద్ధనౌకలు, డిస్ట్రాయర్లు ఛెర్బోర్గు ప్రాంతంలోని శత్రులక్ష్యాలపై ప్రచండంగా ఈ మధ్యాహ్నం తీవ్రమైన కాల్పులు సాగించినవని మిత్రప్రకటన. రీయర్ అడ్మిరల్ మార్టిన్ లిండ్‌హోమ్ ఈ నౌకలపై అధ్వర్యం వహించాడు.

టిల్లీ సర్ సూయెల్లీన్ పట్టణాన్ని పట్టుకున్న బ్రిటిషుసేనలు పట్టణాన్నిదాటి 10.0 గజాలు పురోగమించినవని అధికార ప్రకటనను 'న్యూయార్కు టెలిగ్రామ్' ప్రకటించింది.

ఛెర్బోర్గులో వున్న జర్మన్ సేనలను నాజీసేనాని ఫాన్ స్టీబాన్ "పోరాడవైనా పోరాడండి; లేదా తుపాకియందు దెబ్బకు గురికావైనా వాకండి." అని ఆజ్ఞాపించాడని తెలుస్తున్నది.

జర్మనులు ఛెర్బోర్గు రేవును ధ్వంసం చేస్తూ, నగరరక్షణకు యత్నాలు చేస్తున్నారని కూడా తెలుస్తున్నది. ఛెర్బోర్గునుంచి సముద్రద్వారా తప్పించుకోడానికి నౌకలు మరికొన్ని యత్నాలు చేశారట.

జర్మనీ హెచ్చరిక

ఛెర్బోర్గువద్ద పట్టుబడుతున్న జర్మన్ సైనికులను మిత్రఅధికారులు తుపాకులతో కాల్చి చంపివేశారనీ, ఇందుకు ప్రతిక్రియగా జర్మనులు పట్టుడైన ఒక్కొక్క జర్మనుసైనికుడికీ 10 మంది అమెరికను సైనికులచొప్పున చంపివేయవ మవుతుందనీ హెచ్చరిక చేస్తూ జర్మను నిదేశవార్తాసంస్థ ప్రకటిస్తున్నది.

సారథిలేని విమానాల దాడి

లండను, జూను 25: దాదాపు 14 గం. విరామం తర్వాత యీ రాత్రి దక్షిణ ఇంగ్లాండువీధిని సారథులు లేని శత్రువిమానాలు మళ్లీ వచ్చాయి.

వాటిస్థావరాలపై దెబ్బ

సారథులు లేని విమానాలు బయల్దేరే 10 స్థలాలపై వచ్చేకిపై మిత్రవిమానాలు నిన్న సాయంత్రం 5 గం నుండి ఈవాళ వుదయం 8 గం వరకు దెబ్బతీశాయి.

రాయిటర్

మహాత్ముని ఆరోగ్యస్థితి

కొంకివురుగుల బాధ తగ్గలేదు

పూనా, జూను 25: నేడు డాక్టర్ గిల్డర్ మహాత్మగాంధిగారిని పరీక్షచేశాడు. వైద్యప్రకటనలో ఇట్లున్నది: "పేగులలో పురుగులబాధ ఇంకా పోలేదు. గాంధిజీకి రక్తక్షీణత ఇంకావుంటున్నది. రక్తపు పోటు ఉడుదుడుకుగానే వుంటున్నది. వచ్చేవారం పంచగనికి ఆయనను తీసుకవెళ్లడానికి ఏర్పాటు జరుగుతున్నవి. గాంధిజీకి మామూలు ఆరోగ్యం చేకూరిందని పత్రికలలో పడినవార్త ప్రజలకు దురభిప్రాయం కలిగిస్తుంది. ఆ వార్త సత్యదూరమని చెప్పవలసి వచ్చినందుకు చింతిస్తున్నాము." ఈ ప్రకటనపై గిల్డర్, సుశీల నాయర్ గార్ల సంతకాలున్నవి.

డా. గిల్డర్ గాంధిజీని పరీక్షించారు

పూనా, జూను 25: డాక్టర్ గిల్డరుగారు నిన్నరాత్రి ఇక్కడికి వచ్చేసి గాంధిగారిని పరీక్షించారు పూనాలోవుండగా గాంధిజీ ఆరోగ్యం పరీక్ష చేయటాని కిది రెండవ మారు.

బొంబై శాసనసభాధ్యక్షులు శ్రీమంగళదాసు పక్వాసాగారు నిన్నరాత్రి గాంధి మహాత్ముణ్ణి సందర్శించారు.

గాంధిజీ పాంచ్‌ఘనీకి జులై 2 న వెళ్లవచ్చును

గాంధిమహాత్ముని నివాసమునకుగాను తగిన ఏర్పాటులు చేయునిమిత్తం పాంచ్‌ఘనీ వెళ్లిన డాక్టరు సుశీలానాయరు తిరిగి పూనాకు వచ్చేశారు. గాంధీజీపాంచ్‌ఘనీకి జులై 2 తేదీ బయలుదేరవచ్చును.

ఆదివారంనాడు మహాత్ముని ప్రార్థన సమయానికి అపరిమితంగా జనులు సమావేశమైనారు. ఇంత ప్రజాసమూహం బహుశా ఇదివరకు రాలేదు. ప్రకృతి చికిత్సాలయానికి సమీపంలోవుండేమైదానంలో ప్రార్థనలు జరిగినవి. యు. ప్రె.

ఘంచగనిలో 'దిల్‌కుష్'

పూనా, జూను 25:— పంచగనిలో గాంధిగారి వసతి గృహానికి పెద్ద బంగళా ఏర్పాటైనది. దాని ఆవరణంలో కావలసినంత ఆరబయలు ప్రదేశం వున్నది. గాంధిజీ అక్కడే నిత్యవిధిగా సాగించే నడకను సాగించవచ్చును బంగళా పేరు 'దిల్‌కుష్' మహాబలేశ్వర్ జెన్లే రస్తాలో ఈ బంగళావునికి. దీనిమీదనుంచి స్లోపుగావుండే కొండలు బాగా కనుబడతాయి.

గాంధి వర్ధా ప్రయాణం

పూనా, జూను 25: పూనా వచ్చిన తరువాత గాంధిగారి ఆరోగ్యంలో చాల అభివృద్ధి కనుపిస్తున్నది ఐనప్పటికీ దేహంలో మామూలు పరిస్థితి ఏర్పడేదాకా అనడానికి లేదు. ఇంకా అనేకవారాల వ్యవధి బాటి తేగాని గాంధిజీ చేయవలసిన పనులన్నిటినీ చేయడానికి పూర్తిగా పూనకోలేరు.

వర్ధాకు వెళ్లాలని మహాత్మగాంధి కుతూహలపడుతున్నారు. సాధ్యమైనంత త్వరలో అక్కడకు పోవాలని ఆయన అభిమతం. పంచగనిలో మూడు వారాలున్న తర్వాత వర్ధాకు వెళదామని ఆయన ఆశిస్తున్నారు.

గాంధిజీ టపారోజు రోజుకు పెరుగుతున్నది. మరికొంత కాలంవరకు రాజకీయమైన ప్రకటనను చేసినే ఆయన చేయరని యాథిగా తెలుస్తున్నది.

పక్వాసా గాంధి-బిర్లా సంభాషణలు

పూనా, జూన్ 25: మంగల్‌దాస్ పక్వాసా, జి. డి. బిర్లా, మరికొందరు మిత్రులు నేడు గాంధిగారిని సందర్శించారు. మహారాష్ట్ర కాంగ్రెసు నాయకులను ఆరుగురి రాయబారాన్ని స్వీకరించి, గాంధిజీ వారితో రాజకీయ పరిస్థితిని గూర్చి చర్చించారు.

గాంధిజీవద్దకు ఫిరోజ్ గాంధి ప్రయాణం

అల్మోరా, జూను 25:—ఫిరోజ్‌గాంధి జూను 29 వ తేదీన పూనా వెళ్లుచున్నారు. సంయుక్త రాష్ట్ర పరిస్థితిని ఆయన గాంధిగారికి తెలియజేస్తారు. ఈ రాష్ట్రంలో రాజకీయనిర్బంధితుల కుటుంబసహాయార్థం కృషిజేసే సంఘానికి ఫిరోజ్ గాంధి కార్యదర్శి. 500 కుటుంబములకు ఇప్పటికి సహాయం ఇవ్వవలసినదనీ, 4,600 రూపాయలు ఇంతవరకు ఖర్చుయినదనీ ఆయన ప్రకటించారు. గాంధిజీతో ఫిరోజ్ గాంధి ఒకవారం రోజులు గడుపుతారు.

గాంధి ఫిల్మ్;

పూనా, జూను 25; డాక్టర్ గజ్జార్ ఘారెడ్డం పెట్టి పరీక్ష చేస్తూండగా కూర్చొని గాంధిజీ ఆయన పరీక్షా విధానాన్ని పరిశీలించడం మహాత్ముడు చక్కగా త్రిప్పుతూ వుండడం, పకపకనవ్వడం యివన్నీ గాంధిజీ మనమధు కనుగాంధి జీవితంలో ఫిల్మ్‌తీసి, నేటి సాయంత్రం కొందరు మిత్రులకు వాటినిచూపించాడు.

ఢిల్లీ కాంగ్రెస్ వాదులసభ

ఆగస్టు తీర్మానము విషయమై మహాత్మునితో ఏకీభావము

న్యూఢిల్లీ, జూను 25: దేశమునందలి ప్రస్తుత రాజకీయ పరిస్థితులను చర్చించుటకుగాను నెరసాలనుండి విడుదలయైన ఢిల్లీ కాంగ్రెస్‌వాదులు నూర్గురికైగా లాలా దెస్రీరాములు జెయినుగారి అధ్యక్షతను సమావేశమైరి. రాజకీయ, ఆర్థిక, సాంఘిక పరిస్థితులను దీర్ఘముగా చర్చించినమీదట, ఆగస్టు తీర్మాన వుపసంహరణ విషయమున గాంధిమహాత్ముని అభిప్రాయములతో సభవారు సంపూర్ణముగా ఏకీభవించిరి. 1942 సం॥ ఆగస్టులో జాతీయనాయకులను అరెస్టు చేసిన తర్వాత ప్రభుత్వమువారు అవలంబించిన విధానం ఫలితంగా ఈదేశమునందలి వేనకు వేల ప్రజలు ధైర్యంగా చేసిన త్యాగమును సభవారు కొనియాడిరి.

లాటూబారీ సావర్కారుల సంభాషణ

బొంబై, జూన్ 25:—అమెరికా రాయబార కార్యాలయోద్యోగి లాటూస్ బారీగారు నేడు 'సావర్కారు సదనం'లో శ్రీ వి. డి. సావర్కారుగారిని చూచి రెండుగంటలసేపు మాట్లాడారు. ప్రస్తుత రాజకీయస్థితిని గురించీ, భారత - అమెరికా దేశాల భావి సంబంధాన్ని గురించీ మాటాడినట్టు తెలుస్తుంది. యు. ప్రె.

THE LADY HOPE MUNICIPAL COLLEGE,
GUNTUR.

NOTICE.

Applications are invited from Girl students for admission to the Intermediate 1st year course, which will be opened by 15—7—44. The following subjects are offered. Hostel accommodation is also provided. The applications should be sent to the Principal.

PART II.

TELUGU .. SANSKRIT .. URUDU.

PART III.

1. Indian History - World History - Music
2 Indian History - British History - Music
3. Mathematics - Physics - Chemistry - 10 Seats
4. Indian History - British History - Economics and Banking
5. Indian History - World History - Civics and Indian Administration.

Note:--The other groups which were published on 24—6—44 stand cancelled.

Municipal Office, Guntur, 21-6-44. | (Sd.) SANJIVA TALAVAR, *Commissioner.*

యునైటెడ్ కమర్షియల్ డెమండ్ సర్వీస్

ప్యాక్టరీ మధురరోడు తిరుచినాపల్లి

కార్యాలయము 129 పెద్దబజారు తిరుచినాపల్లి

చంద్రా క్వాలిటి వజ్రములు

ఆభరణములకు ప్రసిద్ధి చెందినవి

అన్నివూళ్లలో షరాబువ్యాపారులవద్ద దొరకును.

నమ్మకమైన సీసీలాట్టు

మారిరి శ్రీరాములుశెట్టి M.S. కృష్ణమూర్తి శెట్టి

బ్రాప్రయిటర్లు

N. ఆదినారాయణ శెట్టి N. రంగరాజులు నాయుడు.

S. H. ELEMENTARY FREE SCHOOL,
(Sriramapuram, Puttur (Chittoor Dt.)
[illegible] 30-6-44 [illegible]
The Manager, 16, Avadi Sreenivasa Iyer St., Choolai, Madras.

కావలెను

భీమునిపట్టణము మునిసిపాలిటీ.
శిక్షణపొందిన మంత్రసాని (Qualified Midwife) కావలెను. దరఖాస్తులు ఈ దినపత్రికకు పంపుడు.
(సం.) జి. రంగయ్య,
కమీషనరు, భీమునిపట్టణము, మునిసిపాలిటీ.

నెప్ట్యూను అష్యురెన్సు కంపెనీ, (బొంబాయి)కి
ఏజంట్లనై జనులు, ఛీఫ్ ఏజంట్లు, సబ్ ఏజంట్లు దక్షిణాంధ్రదేశములో ప్రతి ముఖ్యప్రదేశమునకు కావలెను. ఈ కంపెనీ అనుమతిపొందిన మూలధనము రు. 50,00,000 లకును చందా వేసిన మూలధనము రు. 20,00,000 లకును, చెల్లించిన మూలధనము రు. 10,00,000 లకును హెచ్చింపబడినది. అన్నిరకముల భీమా వ్యాపారమును చేయబడును. నిజముగ సమర్థులయి స్థానికముగ స్థితి, పలుకుబడికలిగినవారికి లాభకరమగు షరతులు ఇవ్వబడును.
వివరములకు వ్రాయగోరదగు:
ఎ. ఆర్. సుబ్బయ్యర్,
25, పెదియన్నుక్ కోయిల్ వీధి, మద్రాసు.

చికిరి
కొరకు పూసవాని వివరములు తెలిసికొనుడు
అశోక బ్రదర్సు,
రెసిడెన్సీరోడ్, హైదరాబాద్ (దక్కిణ).

మధుమేహము (Diabetes)
మధుమేహము, అతిమూత్రము, మూత్రపుమంట, మంట, జననష్టము, పాదదగ్గు, రక్తహీనత మొదలగు మేహవ్యాధులను నిర్మూలించుటకు, మా
శతపుత కృష్ణాభ్రక భస్మం
శ్రేష్ఠమని పొనియబడుచున్నది. గర్భిణులుగూడ దీనిని వినియోగించవచ్చును. అదుపానము, పథ్యము మందులో తెలియజేయబడును. 20 దినములకు 1 తులం రూ 4/-
చరకాశ్రమము
92, పట్నంబజారు : : గుంటూరు.

కృష్ణాజిల్లా బస్‌పోనర్ల మీటింగు
కృష్ణాజిల్లాబోర్డు ప్రాథమిక బోర్డు సెక్రటరీగారు 17-6-44 తేదీన ఔజవాలలో జిల్లా బస్‌పోనర్సు మీటింగు జరిపి బస్సుపోనర్సు ఒంటరిగా బస్సులను నడుపుకొనుటకు బదులుగా ఫ్లీటుపోనర్సుగాగాని, లిమిటెడ్ కంపెనీలుగాగాని ఏర్పాటు చేసుకొనుట పుత్తడమును ఇచ్చిన సలహాసూచనలను గురించి చర్చించుటకు 27-6-44 తేదీ మధ్యాహ్నం 12 గం॥ లకు ఔజవాలలో, ఔజవాలకు బందరు బస్సు పోనర్సు ఎక్కడికిమను హాలులో (బందరు రోడ్డుపైన) మీటింగు జరుపుటకు నిశ్చయింపబడినది గాన కృష్ణాజిల్లాలో నున్న మోటారు బస్సుపోనర్లు విచ్చేయ ప్రార్థితులు.

పాలసుగంధితైలం
[illegible] 20 [illegible] 1-12-0 [illegible] 0
పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద నిలయం, పెరేడి, నెల్లూరుజిల్లా.
పలచని ప్రాంతము—7, నీలమొలిక, జాస్మిదాన్, చెట్టు టాపిక్ ఎడుకుడు.

తేనె
[illegible]

HONEY
Naturetonic
FOR YOUNG & OLD
PLANTERS COFFEE PROPAGANDA
GUNTUR. BRANCHES ALL OVER ANDHRA

గంటల పంచాంగం

తారణ సం॥ ఆషాఢ శు॥ సప్తమి
1944 సం॥ జూన్ 27 మంగళవారం
సూర్యోదయాది ఘట్యాదులు 11-10 తర్వాత సా 7-0 మొ 8-55 కు.
శు॥ సప్తమి జూన్ 28 బుధవారం
సూ॥ సు ఉ 7-42 ఉత్తర 1-45 వర్జ్యం 11-1 మొ 12-4- కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ ఆషాఢ శు॥ సప్తమి
మంగళవారము

వాలస్-చాంగ్ సేనానుల ప్రకటన

పారతంత్ర్యమున బడియున్న ఆసియా దేశముల భవిష్యత్తును గురించి అమెరికాప్రభుత్వాధ్యక్షులగు శ్రీహెన్రీ వాలస్‌గారి అభిప్రాయములు సుపరిచితములు. ఈ దేశములకు స్వాతంత్ర్యము నంగీకరించుటవలన మనవారంగీకరించినను, అంతకంటె ముందుగ ఈ దేశములయందలి ప్రజల ఆర్థికస్థితి నభివృద్ధిపరచుట అవశ్యకర్తవ్యమని వాలసుగారితీవలనే వెల్లడించిరి. రాజకీయ స్వాతంత్ర్యము లేనిది ఆర్థికాభివృద్ధి ఎంత దుస్సాధ్యమో, అట్టి ఆశలు ఎంతటి మృగతృష్ణలో మే మిందివరకు వెల్లడించియుంటిమి. వాలస్‌గారు చైనా కరుదెంచి, చైనా ప్రభుత్వాధ్యక్షుడగు చాంగ్ సేనానితో దీర్ఘముగ సంప్రదించిన పిదప ఉభయులును కలసి గావించిన ప్రకటన, ఆసియావాసుల మరింత నిరాశావశులు గావించునే గాని, ఏమాత్రము ఉత్సాహము గల్గింపజాలదని చెప్పవలసియున్నది.

వాలస్-చాంగ్‌ల్లో ప్రకటనలో పారతంత్ర్యమునందున్న ఆసియా దేశాలకు గల స్వపరిపాలనాపాంక్షను ప్రస్తుతము అంగీకరింపవలెననియు పిమ్మట ఒక నిర్ణీత కాలములోగా సీపలంగీనజాతులను స్వపరిపాలనకు సిద్ధపరచుటకు, రాజకీయముగను, ఆర్థికముగను, సాంఘికముగను అచిరకాలమునే చర్య గైకొనవలెననియు సూచించి యుండిరి. ఈ ప్రకటన యొక్క నిరర్థకమైనదో వేరుగ చెప్పనక్కరలేదు. నేడు ఆసియా దేశముల నాక్రమించియున్న మిత్రమండలి ప్రభుత్వములలో, నేదియు గూడ, పాలితజాతులకు స్వపరిపాలనాధికారము లేదని బహిరంగముగ నిరాకరించుట లేదు. ప్రతిజాతికిని స్వపరిపాలనాధికారము గలదని మాటలయందు అంగీకరించుచునేయున్నవి. అంతియగాక, పాలితజాతుల, ఆర్థికముగను, సాంఘికముగను రాజకీయముగను శిక్షణ మొసగి స్వపరిపాలనకు అర్హులుగ పోనర్చుటయే తమ తుది లక్ష్యమని గూడ ప్రపంచమునకు చాటుకొనుచున్నవి. కాని ఆచరణయందు మాత్రము శతాబ్దములు గడచుచున్నను, ఈ పాలితజాతులకు స్వాతంత్ర్యమును కనుచూపు మేరయందు కన్పడుటను గనుపించుట లేదు. స్వపరిపాలనాపాత్రమున పాలితజాతులు విడివడు కాలమాసన్నమగుచున్నదో ఇప్పుడిప్పుడు అంతమాత్రమునను నేయున్నవి. తామే గాపించిన స్వాతంత్ర్య పాంథ్యమును క్రియారూపమునకు జరుపుటకు నుద్దేశము పాలకజాతులందే మాత్రము గనుపింపకపోవు. ఇట్టి స్థితి, పాలితజాతులు స్వపరిపాలనాధికారమును గుర్తించుట మాత్రమే. "ప్రస్తుత" కర్తవ్యముగ పరిగణించు ప్రకటనలు ఆసియావాసులకేమాత్రము సంతృప్తిని గల్గింపక పోవుట ఏ మాత్రము ఆశ్చర్యము గాదు.

వాలస్‌గారును, చాంగ్ సేనానియు గావించిన ప్రకటనయందు, పాలకజాతులు తమ అధికారమును వదలుకొనుటకు కాలనిర్ణయమును గావింపవలెననిగూడ చెలిపి యుండుట నిజమే. ప్రతిజాతికిని జన్మహక్కు గు స్వాతంత్ర్యమును పొందుటకు కాలనిర్ణయము లేమిటి? ఎవరి జన్మహక్కును వారికి తిరిగి యిచ్చుటకు వాయిదాలెందులకు? అక్షరాజ్యములచే ఐరోపా యందా క్రమింపబడిన దేశములకు స్వపరిపాలనాధికారము కొనొసగుటకు అమెరికా, బ్రిటన్, రష్యా లిట్టి 'వాయిదా'లను నిర్ణయించుచున్నవా. ఆ దేశములకు లేని కాల నిర్ణయపుపద్ధతి - మిత్రరాజ్యముల ఆక్రమణయందున్న ఆసియా దేశములపట్ల ఏలదెచ్చిపెట్టవలెను? పాలకజాతులు నిర్ణయించు వాయిదా సరియైనదియు లేనిదియు నిర్ణయించున దెవరు? వాయిదా నాటికి స్వపరిపాలన నొసగనిదో - ఆ వాగ్దానము సమలు జరుపజేయున దెవరు?

వాలస్ - చియాంగ్ సేనానులు నిష్ప్రయోజనమగు నిట్టి ప్రకటనతో సంతృప్తిపడుటకంటె, ప్రతిజాతికిని సంపూర్ణమగు స్వపరిపాలనాధికారము గలదనియు, ఆ యధికారమును "ఈక్షణము"నుండియు అమలు జరుపుట తమ యుద్దేశమనియు ప్రకటించి యుండవలసినది. జపానును, ఫిలిప్పీనులనుండి వెడలగొట్టిన మరుక్షణమునుండియు, పిలిప్పీను స్వాతంత్ర్యము నంగీకరించుచుంటి మని అమెరికా నాయకు లిటీవల ప్రకటించలేదా? అదేవిధముగ బ్రిటను, బర్మా మలయాదేశముల స్వాతంత్ర్యము నంగీకరించెదనని ఏల ప్రకటింపరాదు. తూర్పు ఇండియా దీవులపై అధిపత్యమును వదలుకొనెద మని హాలండు ప్రభుత్వమేల ప్రకటింపరాదు. ప్రస్తుతము బ్రిటిషుపాలనయందున్న ఇండియావంటి పాలిత దేశములకు వెంటనే స్వపరిపాలనొసగుటకు బ్రిటిషు ప్రభుత్వము ఏల సిద్ధపడరాదు? అటులొసగ్గియున్నచో—మిత్రరాజ్యముల సదుద్దేశములయందును, అమెరికా నాయకులు గావించు స్వాతంత్ర్య సిద్ధాంత ప్రకటనలయందును, ఆసియా ప్రజలకు ఎంత నమ్మక మేర్పడియుండెడిది! మిత్రదేశములనుండి అట్టి ప్రకటనల సాధించుటకు అమెరికానాయకులు తమకుచిటికవేలైన కదల్చుచుండిరా? ప్రస్తుతస్థితియందే, మిత్రరాజ్యముల సామ్రాజ్యకాంక్ష నేమాత్రము సడలింపచేయజాలని అమెరికా, సంగ్రామానంతరము, ఆసియాజాతులకు స్వాతంత్ర్యసాధన సాధించిపెట్టగలదని యెవరు భ్రమించెదరు? ఇట్టి స్థితిలో— అమెరికా నాయకులు ఆసియా జాతుల స్వాతంత్ర్యముపై మాటలలో వెల్లడించు అభిమానమంతయు, జపాను నేవిధముగ వైస్వనోదించుటకుగాను తమ సహకారాభిమానముల సంపాదించుకొనుటకు పడ్డుచున్న అనునయ వాక్యములే నని ఆసియావాసులు తలంచి నిస్పృహులగుచో ఆశ్చర్యమే మున్నది.

ఒకరి దాస్యాన్ని వదిలించుకొని ఇంకొకరి దాస్యాన్ని కొనితెచ్చుకోము

బ్రిటిషు ఉపసంహరణ అనంతరం భారతదేశంలో మిత్రసేనల లక్ష్యస్థానం

టాటన్‌హాం ఆరోపణలకు మహాత్ముని సమాధానం

[అల్లరులకు కాంగ్రెసు బాధ్యత అను పేరుతో ప్రభుత్వం వారు ప్రకటించిన గ్రంథానికి గాంధిమహాత్ముడు తయారుచేసి పంపిన ప్రత్యుత్తరంలో కొన్ని భాగాలు నిన్న ప్రకటింపబడినవి. మరికొన్ని భాగాలు ఈ దినపత్రికలో ప్రకటించుచున్నాము.]

మిత్రసేనలకు భారతదేశంలో స్థానం

భారతదేశంలో మిత్రసేనలుండు విషయమై నేను తెలిపిన అభిప్రాయములకు అపార్థకల్పనలు గావిస్తు తెదనుకుణ్యాంగ నా ఉపన్యాసాలు వ్రాతలనుండి సందర్భరహితంగ కొన్నిభాగాలుదుటుంపబడినవి. ఆ ఆరోపణగావిస్తు గ్రంథంలో వ్రాయబడిన వాక్యాలు ఈ దినపత్రికలో ఉదహరింపబడినవి:—

"గాంధిగారు ప్రకటించిన విధానం విషయమై దేశంలో వ్యాపించుచున్న ప్రతికూలాభిప్రాయాన్ని సర్దివేయుటకును, కాంగ్రెసు కార్యసంఘసభ్యులలో ఈ విషయమై ఏర్పడిన భేదాభిప్రాయాలను సమన్వయ మొనర్చుటకును జూలై 14 వ తేదీ హరిజన పత్రికలో గూఢార్థముతో కూడిన ఒక చిన్నవాక్యాన్ని వ్రాసారు. భారతదేశంలో జాతీయ ప్రభుత్వ మేర్పడిన పిమ్మట వారు తన మాటల ఆదరించుచో భారతదేశంలో మిత్రరాజ్యాల సేనలుండుటకు అవకాశముకలుగజేయబడుననియు, అంతకన్న ఎక్కువ సహాయం ఇవ్వబడుననియు ఆ వాక్యంలో గాంధిగారు స్పష్టంగా వ్రాశారు."

అవతలవారం ప్రచురింపబడిన హరిజన పత్రికలో నే నీవిషయాన్ని సమగ్రగ చర్చిస్తు ఒక పెద్ద వ్యాసాన్ని ప్రకటించాను.

పై ఆరోపణ దురుద్దేశ పూర్వకమైనదని రుజువుచేయుటకు ఆ వ్యాసంనుండి కొన్ని భాగాలను ఈ దినపత్రికలో ఉదహరిస్తున్నాను. భారతదేశానికి స్వాతంత్ర్యమిచ్చుటకు, భారతదేశమునుండి వెడలిపోవుటకు బ్రిటిషువారు సిద్ధపడినను మిత్రరాజ్యాల సంరక్షణకొరకు వైనారక్షణకొరకు కొంతసేపను ఈ దేశంలో ఉండుట ఉచితమని వారికి తోచవచ్చును. ఆ పరిస్థితులలో మీరెట్టి వైఖరి నవలంబించెదరని నన్నొక మిత్రుడు ప్రశ్నించెను. దానికి ఈక్రింది విధంగ నేను జవాబు చెప్పితిని:- బ్రిటిషు ప్రభుత్వంవారు తమ అధికారాలను వదలుకొనిన పిమ్మట దేశంలో వివిధపక్షములవారు తమ బాధ్యతను గ్రహించి తమ విభేదములను పక్కనుంచి జాతీయ ప్రభుత్వము నేర్పరచుకొనుచు భారతదేశానికి పానిస్టురాజ్యాలతో ఎట్టి సంబంధ బాంధవ్యాలు లేనందువల్లను, మిత్రరాజ్యాలకు తోడ్పడవలసిన బాధ్యత భారతదేశానికి నైతికంగ యున్నందువల్లను రక్షణకార్యములను సాగించుటకై నూతన జాతీయ ప్రభుత్వం మిత్రరాజ్యాలతో ఒక ఒడంబడిక గావించుకొని మిత్రరాజ్యాల సేనలు ఈ దేశంలో నుండుటను అంగీకరింపవచ్చును నూతన జాతీయప్రభుత్వంలో నాకు పలుకుబడి యున్నచో మిత్రరాజ్యాలకు ఇంతకన్న ఎక్కువ సహాయం లభించగలదు. భారతీయులు మిత్రరాజ్యాల సేనలతో చేరు విషయమై ఆక్షేపణ యుండదు. వారికి ధనసహాయ మొనరువిషయమై కూడ ఆక్షేపణయుండదు. బ్రిటిషువారి ఉపసంహరణతో భారతదేశపు సేవ కూడ రద్దగునను భావముతో పైకార్యవిధానాన్ని సూచిస్తున్నాను. నా పితము జాతీయ ప్రభుత్వము పాటించిన వారు ప్రపంచశాంతికై తమ పలుకుబడి అధికారాన్ని వుపయోగించెదరు. కాని జాతీయ ప్రభుత్వ మేర్పడినపిమ్మట నామాటలను ఆచరించువారుండక పోవచ్చును. యుద్ధనిర్వహణపు ప్రధాన బాధ్యులుగా వారు పరిగణింపవచ్చును. మిత్రరాజ్యాలకు స్వతంత్ర భారతదేశానికి యుండవలసిన పరస్పర సంబంధాల విషయమై వివరాలనుగూర్చి ఇప్పుడు చర్చించుట అప్రస్తుతం ఈ సందర్భంలో ఒక్క విషయ మే ముఖ్యమైనది. నేడు ఈ నూతనజాతి నిస్వీర్యస్థితియందున్నది. ఒక శతాబ్ది పూర్వపు విధంగ అస్వతంత్రమను అభిశాపతదేశాన్ని మిత్రరాజ్యాల మోయవున్నది. స్వాతంత్ర్యం విషయమై భారతదేశస్థులకు వ్యామోహ కలుగజేయునంతకాలం మానవ స్వాతంత్ర్యమునకై పోరాటం సలుపుచున్నామని ప్రకటించుటకు మిత్రరాజ్యాలవారికి అర్హత లేదు. భారతదేశానికి వారిచ్ఛను స్వాతంత్ర్య మిచ్చివో అప్పుడే వారు నూతన ప్రపంచవ్యవస్థ నేర్పరుపవారుదువారయ్యెదరు. భారతదేశానికి స్వాతంత్ర్యం లభించగానే భారతీయుల పూర్తి సహకారం మిత్రరాజ్యాలకు సమకూరును ఈ సందర్భంలో ఇది ఒక్కటే ప్రధానాంశం. ఇతరవిషయాలను గురించిన చర్చలు కేవలం సందర్భవసారమైనవి గాని అప్రధానములని చెప్పవలెను.

కావున నే నీవిషయమై గూఢార్థాలతో ఒకమాట చెప్పితినని ఆరోపించుట అక్రమం.

ఈ సందర్భంలోనే అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ ప్రతినిధి గోపాలుగారిప్రశ్నలకు నే నిచ్చిన సమాధానాలను ఈ దినపత్రికలో ఉదాహరిస్తున్నాను.

ప్రశ్న:-భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం ఇవ్వబడిన పిమ్మట మిత్రరాజ్యాలసేనలు ఈ దేశంలో ఉండవలసిన స్థితి ఉదయించునని మీరు అంగీకరించెదరా?

జవాబు: ఆస్థితి తప్పక ఉదయించును. అప్పుడే భారతీయుల నిజమైన సహకారాన్ని మిత్రరాజ్యాలు పొందగలవు. ఇప్పుడు భారతదేశంపై బ్రిటిషువారు రాజ్యంచేయుచున్నందున భారతదేశ సంపదను యుద్ధకార్యాలకై వారుపయోగించుచున్నారు. రేపటిదినం స్వతంత్ర భారతదేశం బ్రిటనుకు ఇచ్చుసహాయం నిజమైనదిగను అమూల్యమైనదిగను యుండును.

ప్రశ్న: జపాను దురాక్రమణను ప్రతిఘటించుటకై మిత్రరాజ్యాలు గావించుచున్న చర్యలకు అవ్యవధంత్ర భారతదేశం ఒక అనాంతరంగ యున్నదనియా మీ అభిప్రాయం.

జవాబు:-అవును.

ప్రశ్న:-ప్రస్తుతం భారతదేశంలోవున్న సేనలన్నియు ముందుగ దేశంనుండి వెడలిపోవలయునని మీరు సూచించుచున్నారా! ఈ విషయమై యంతో దురభిప్రాయమున్నది.

జవాబు:-ఇట్లు జరుగవలసిన అవసరం లేదు. నేనీ విషయమై ప్రతివారం హరిజన పత్రికలో వ్రాయుచున్న వ్యాసాలమర్మార్థం పరిశీలించిన దురభిప్రాయ మేర్పడుటకు అవకాశంలేదు. భారతదేశానికి నిజముగ స్వాతంత్ర్యం యివ్వబడినచో ఈ సేనలు దేశంనుండి వెడలిపోవలసిన అవసరమే యుండదు. జపానువారిని భారతదేశానికి ఆహ్వానిస్తున్నానని ఆరోపణ అత్యంతమైనదని నిరూపించుటకై ఈ సేనల దేశమునుండి వెడలిపోవలెనని నేనెప్పుడుకోరను.

మిత్రరాజ్యాలకు అపజయం

యుద్ధములో మిత్రరాజ్యాలకు అపజయము కలుగునని నేను నమ్మితినియు, నాపై బుద్ధి కంతయు ఈ నమ్మకమే మూలాధారమనియు మరియొక ఆరోపణ గావింపబడినది. ఈ సందర్భంలో ఒక పత్రికా ప్రతినిధి నన్నడిగిన ప్రశ్నలు, నేను ఆయనకు చెప్పిన సమాధానాలు ఈదినపత్రికలో ఉదహరిస్తున్నాను.

ప్ర: యుద్ధంలో బ్రిటిషువారూ మిత్రరాజ్యాలవారూ ఓడిపోగూరనే నమ్మకం ఏర్పడుటవల్ల ఇంగ్లాండుపట్ల, జపానుపట్ల మీరు ప్రకటించుచున్న ఈ వైఖరికి కారణమను ఆరోపణ నిజమైనదా?

జ: ఇది కేవలం అబద్ధం. బ్రిటిషువారిని ఓడించుటం సులభమైన పనిగాదు. అపజయమనిన ఏమో బ్రిటిషువారికి తెలియదు. ఆర్థికంగానూ, శాస్త్రజ్ఞానమందునూ అమెరికా సాటిలేనిది ఒక జాతిగాని, కొన్ని జాతుల సమ్మేళనముగాని అమెరికాను ఓడింపజాలదు.

జపానుపట్ల సానుభూతి

బ్రిటిషువారు భారతదేశంవదలిపోగానే జపానుతో కాంగ్రెసువారు పొట్టకూటకు జపానుతో రాజీకుదుర్చుకొనవచ్చునను వాక్యం ఈ గ్రంథంలో వ్రాయబడినది. జపానుపట్ల నాకూ కాంగ్రెసుకు సానుభూతియున్నదని ఆరోపణకు ప్రత్యుత్తరం అ. భా. కాంగ్రెసుకూ రామోదించిన తీర్మానంలోని ఒక భాగాన్ని ఈ దినపత్రికలో ఉదహరిస్తున్నాను.

"జపానుపట్లకాని మరి ఏ ఇతర జాతులపట్లగాని భారతీయులకు ఎట్టిద్వేషభావము లేదని ఈ సంఘంవారు జపానుప్రభుత్వమునకును ప్రజలకును తెలియజేయుచున్నారు. భారతదేశం విదేశాధిపత్యపు అధీనంనుండి తొలగిపోవలెనని మాత్రం మేము కోరుచున్నాము. ఈ స్వాతంత్ర్య పోరాటమందు ఇతర రాజ్యముల సానుభూతి లాంఛనమయినను భారతీయులకు ఇతర రాజ్యాల వైపుకు యీయం అవసరం. భారతీయులు అనుసరించవలసినంతవల్ల తమకు కలుగు బలము దేనిపై ఆధారపడియుండునో ఆ స్వాతంత్ర్యమును పంపాదించుకొని ఆ బలముతోనే దానిని రక్షించుకొనెదరు కావున జపాను భారతదేశంపై ఎట్టి ఆశ పెంచుకోదని ఈ సంఘంవారు ఆశిస్తున్నారు. బహుశః జపానువారు భారతదేశంపై దండెత్తివచ్చినను బ్రిటిషువారు భారతీయుల సహకారం పొందగలరో అదేవిధముల జపానుసేనలను అహింసావిధానముతో ప్రతిఘటించుట భారతీయుల ధర్మమగును. అంతేగాని దేశముపై దండెత్తివచ్చిన విదేశరాజ్యానికి ఏమాత్రము సహకారమిచ్చుటకు అవకాశములేదు. దౌర్జన్యరహితమైన అహింసాయుద్ధమే శ్రేయస్కరమగునని వారిని ఎదిరించుట కర్తవ్యము" దీనివలన నాకుగాని, కాంగ్రెసుసంఘమువారికిగాని జపానుపట్ల పక్షపాతము, బ్రిటను ఎడల ద్వేషములేదని స్పష్టముగా గలదు. విదేశరాజ్యాల సేనలు అన్నివిధముల ప్రతిఘటించవలసిన కాంగ్రెసు నిర్దేశించినది. విదేశరాజ్యయుద్ధల రాన్నా ఈ ఉపద్రవము నెదుర్కొనవలసి కాంగ్రెసువారికోర్కెను తెలియుండెను. నేను బ్రిటిషుసామ్రాజ్యతత్వమును అన్నివిధములా ఖండించితిని గాని బ్రిటిషు ప్రజలపట్ల ద్వేషమును ప్రకటించలేదు.

బ్రిటిషువారి యుద్ధపు పట్టువలన ప్రజలలో వ్యాపించిన అసంతృప్తి ఇనితంగా వారినొక విధమైన ద్వేషభావము పొడమింపుచున్నదనియు సామాన్యప్రజలు కేవలము ఆగ్రహావేశవశులై జపానువారి స్నేహభావము ప్రకటింప వచ్చునని యు ఈ పుస్తకము నెదుర్కొనుట అవసరమని యు అనిస్తు 7 వ తేదీన బొంబాయిలో పుస్తకమిస్తూ చెప్పియున్నాను. ఒక జాతి సత్వమునుండి మరొకజాతి సత్వమునను మాడుట అవివేకమనియు, ప్రజలలో ఈ భావము సంపూర్ణముగ తొలగిపోవలెననియు హెచ్చరించియుంటిని.

ఢిల్లీపట్టణ పునర్నిర్మాణము

న్యూఢిల్లీ, జూన్ 25: — ఢిల్లీనగరము వాయవ్యదిక్కునుటచే, పట్టణ పునర్నిర్మాణమును వేరివిగా కొనసాగించుటకు ఒక ప్రత్యేక ఉద్యోగియొక్క నియమింపవలసిన సమయము వచ్చినది. ఆర్థిక శాఖవారి అనుమతితో యిందుకై ఒక అనభవము కల ఉద్యోగియును నియమింపబడుచున్నాడు. పట్టణ నిర్మాణమునకు ప్రత్యేకింపబడిన ప్రదేశములలో సైనికులకును, యుద్ధావసరములవల్ల పెరిగిపోయిన సివిల్ డిపార్టుమెంట్లకును తాత్కాలిక గృహములు నిర్మింపబడియున్నవి. యుద్ధం పూర్తికాగానే ఈ గృహములను పీకివేసెదరు. ఇప్పుడు ప్రభుత్వమువారొక భారనిర్మాణ కార్యక్రమమును ప్రారంభించుచున్నారు. ఇట్లుచేయుటలో న్యూఢిల్లీ నిర్మాణమునకు వారు వేసికొనియుండిన ప్లానును చెడగొట్టుట వారికి యిష్టములేదు ఇందువల్లనే, నగరనిర్మాణము గావించుటకొక ప్రత్యేకాధికారి అవసరమయ్యెను.

కుటుంబములతో నివసించు 100 మంది ఆఫీసర్లకును, 500 మంది బ్రహ్మచారి ఆఫీసర్లకును యిప్పుడు తాత్కాలిక వసతిగృహమును నిర్మించుచున్నారు. అభివృద్ధికాని నివేశనములలో గుమాస్తాలకు 1600 రెండులేక మూడంతస్థుల భవనములు నిర్మించుచున్నారు. ఇదిగాక అనివాసులను గుమాస్తాలకు ఒక వసతిగృహముండును. దీనిలో భోజనమునకు, ఫలహారములకు నేర్పాటుండును. ఇవిగాక సేవకజనమునకు స్థిరమైన గృహములు 2 వేలు, సెంట్రల్ పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు ఉద్యోగులకు 3 వేల గృహములు నిర్మింపబడుచున్నవి. ఈ కార్యక్రమ మంతటికిని 5 కోట్ల రూపాయలు ఖర్చగునని అంచనా వేయబడినది. న్యూఢిల్లీ నిర్మాణమునకు 13 కోట్లయ్యెనని ఈ సందర్భమున తెలుపవచును. ఇదివరకు నిర్మింపబడినట్టియు, యుద్ధానంతరము బాగుచేయబడు నట్టియు భవనములకైన ఖర్చు గూడ 13 కోట్లు ఈ ఖర్చులో చాల భాగమును బ్రిటిషు, అమెరికను ప్రభుత్వములు భరించుటకొక్కటే సుగుణము. ఈ ఖర్చును అమెరికను ప్రభుత్వమువారు అరువుకట్టలు యేర్పాటుల క్రింద భరించిరి.

బ్రిటను మంత్రిపై అమెరికన్ల ఆగ్రహం

వాషింగ్టను, జూను 24: జపాను యుద్ధంలోకి రావటానికి అమెరికా రష్యాగట్టిగం దని ఉత్పత్తిశాఖామంత్రి లిటిల్ టను అన్నాడు. ఇంకా అమెరికన్లకు ఆగ్రహం చల్లారలేదు. ఇంతలో జపానుపై యుద్ధంలో బ్రిటను వంతును నిర్ణయిస్తూ గావించిన ప్రసంగం మళ్లీ ఆగ్రహకారణమైనది. "మనకున్న సేనలన్నింటినీ శత్రువుపై ప్రయోగించటం అసంభవం. ఇంధనము చూరగ అందుటల్ల ఏర్పడిన కష్టాలు కొనసాగు"నని ఆదివారం శుక్రవారం నూట్లాండియా చెప్పారు. జపానును ఓడించే భారమంతా అమెరికా నెత్తిన తొయ్యటమే బ్రిటను సంకల్పంగా కనిపిస్తోందనీ, లిటిల్‌టను ఇంతకన్న మాటలు జాగ్రత్తగా రాస్తే బాగుండేదని అమెరికన్లు అనుకుంటున్నారు.

దేశంపై దండెత్తిరమ్మనను బ్రిటిషువారు భారతీయుల వాంఛను అదరింపచో అన్నివిధముల జపానుసేనలను అహింసావిధానముతో ప్రతిఘటించుట భారతీయుల ధర్మమగును. అంతేగాని దేశముపై దండెత్తివచ్చిన విదేశరాజ్యానికి ఏమాత్రము సహకారమిచ్చుటకు అవకాశములేదు దౌర్జన్యరహితమైన అహింసాయుద్ధమే శ్రేయస్కరమగునని వారిని ఎదిరించుట కర్తవ్యము" దీనివలన నాకుగాని, కాంగ్రెసుసంఘమువారికిగాని జపానుపట్ల పక్షపాతము, బ్రిటను ఎడల ద్వేషములేదని స్పష్టముగా గలదు. విదేశరాజ్యాల సేనలు అన్నివిధముల ప్రతిఘటించవలసిన కాంగ్రెసు నిర్దేశించినది. విదేశరాజ్యయుద్ధల రాన్నా ఈ ఉపద్రవము నెదుర్కొనవలసి కాంగ్రెసువారికోర్కెను తెలియుండెను. నేను బ్రిటిషుసామ్రాజ్యతత్వమును అన్నివిధముల ఖండించితిని గాని బ్రిటిషు ప్రజలపట్ల ద్వేషమును ప్రకటించలేదు.

"సద్భావంగల మేధావులు యిపుడే ఈ అంతర్జాతీయ సంస్థనుంచి యోచించి నిర్ణయించకపోతే యిదే తుది యుద్ధం అనుకోవడానికి వీలులేదు." అని గాంధిగారనిరి. ఆ సేనేసుగారు జస్టిస్ అయ్యర్ వచించిరి.

పెట్రోలు పొడిగింపు

న్యూఢిల్లీ, జూను 24: శ్రీ. బాలనారాయణస్వామి (ప్రకాశం) గారికి ఆరోగ్యకారణములచే 24 వ తేదీ నుండి 15 దినములు, శ్రీ గాడిచర్ల మధ్యమునిగారికి ఆరోగ్యకారణములచే ఒకవారం పెట్రోలు అధికముచేసివున్నారు.

బర్మాప్రభుత్వం మకాం ఎత్తాలె!

సిమ్లా పురపాలకసంఘ నిర్ణయం

సిమ్లా, జూను 25: బర్మా ప్రభుత్వం ఇక్కడనుంచి మకాం తీసివేయవలసిందని నిర్ణయించి, ఈ నిర్ణయాన్ని వారికి తెలియజేశారు వలసిందని ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూ సిమ్లా పురపాలకసంఘం ఒక విజ్ఞప్తిని పంపుకున్నది.

జపాన్ శాంతి సూచనలు

చైనామంత్రి ఖండన

లండను, జూను 24: జపానుతో యుద్ధ నుండి చైనాను శాంతిమార్గాన తప్పించవా? అని అడుగగా, చైనామంత్రి డాక్టరు కుంగ్ పత్రికా ప్రతినిధులతో ఇట్లనెను: "శాంతి సూచనలను చైనా స్వీకరించినదల చితే, చాలకాలం క్రిందటనే చైనాకు అవి లభ్యమైవుండేవి. కాని యుద్ధంచేస్తూ కృతనిశ్చయంతో చైనానిల్చివున్నది నేను స్వదేశం వెళ్లేముందు లండను, మాస్కో నగరాలకు వెళ్లుదామని అనుకుంటున్నాను."

హెగ్యాంగ్ పొలిమేరలో భీకర యుద్ధం

చుంకింగ్, జూను 25: చైనా తండులమండలంలో చాంగ్షా దగ్గరనున్న హెగ్యాంగ్ బాహ్యారక్షణలపై భీకర యుద్ధం సాగుతోంది ఒకదశను పట్టణానికి నాల్గుమైళ్లలోకి శత్రువులు వచ్చారని అధికార ప్రకటన.

జర్మనుశ్రేణి శిథిలమగుచున్నది

మాస్కో, జూను 26: ప్రశస్తమగు నూతనాయుధాలతో రష్యనుదళాలు విరుచుకుపడి అక్కడికి వైపరీత్యానుండే నోబిసివరకు జర్మను రక్షణశ్రేణి మీద ప్రచండదాడిసాగిస్తున్నాయి ఈ దెబ్బలను కాచుకోలేక జర్మను రక్షణలు శిథిలమగుచున్నవి. ఒకచోట రష్యనులు చేపట్టిన రక్షణలను తిరిగి కాపాడుకొనేందుకు శత్రువు వేలకొలదుండి బలాలను గట్టిగా వాల్చి వస్తోంది. అక్కడికేణి బలహీనమైపోవుటవల్ల రష్యను తాకిడికి నిలువలేక పోవుటతటస్థించుచున్నది. ఇదేప్రకారం జర్మనులు పోయేయట్ల దెబ్బలు కాచుకోటానికి తంటాలుపడుచున్నారు. ఇప్పటి రష్యను విజృంభణవల్ల విలెవిస్కు, ఓర్షా, మొగిలేవు, జాబ్రూయిస్కులకు ముప్పు దెస్తుందే స్థితియుంటుంది. రాయిటర్

ప్రఫుల్లచంద్ర స్మారకనిధి

కలకత్తా యూనివర్సిటి సలహాలు

కలకత్తా, జూను 24: కలకత్తా యూనివర్సిటియందు రసాయనశాస్త్రబోధనతో కీ. శే. సర్ ప్రఫుల్లచంద్రరేగారికి గల సంబంధాన్ని పురస్కరించుకొని, ప్రఫుల్లచంద్రుని పేర రసాయనశాస్త్రబోధనకు గాను రు 5 లక్షల నిధిని సమకూర్చుటానికిన్నీ నెలకు రు 200 విలువగల రిసెర్చి ఫెలోషిప్పు ఏర్పాటు చేయుటానికిన్నీ సెనెటువారు నిశ్చయించారు.

అన్నిరాజ్యాలఆయుధ బలం తీసేయాలి

లోక కల్యాణానికి గిలెటిగారి సూచనలు

మదరాసు, జూను 26: ఆర్. గిలెటిగారు, రిపబ

RAJA LAKHAMAGOUDA
LAW COLLEGE, BELGAUM.

REOPENED ON 20TH JUNE. Working hours are in the morning from 8 A. M. to 11 A. M. The last date of admission is **15th July 1944.**

45, Thalkwadi, Belgaum. | G. H. KELKAR, Principal.

తేయాకు - ఉత్తమతరగతి కొను టకు బోయి, చిల్లరవర్తకులు కావలెను. ధరలు చాల తగ్గించబడినవి. ఇంకా సౌకర్యములు సంపాదింపబడినవి. వివరములకు:
సి. ఎల్. హిల్సు టీ కంపెనీ,
పోస్టుబాక్సు నెం. 69, మెట్టుపాలయం. (నీలగిరులు)

ఇండియన్ బ్యాంక్ లి॥
హెడ్డాఫీసు:
"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్స్"
నార్త్ మెడోస్, మదరాసు.
లోకల్ ఆఫీసులు:
మౌంట్ రోడ్, ట్రిప్లికేన్, మైలాపూరు, రాజాగారియనగర్, పరమపదం.
బొంబాయిలోను, మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనస్థలాల్లో బ్రాంచీలు సబ్‌ఆఫీసులు కలవు.
ఆనుమతింపబడిన మూలధనం రు. 1,00,00,000
జారీచేసి, చందా చేయబడిన మూలధనము .. 60,00,000
31-12-43 తేదీకి వెల్లడించిన మూలధనము .. 28,90,385
రిజర్వుఫండు .. 30,50,000
మొత్తము డిపాజిట్లు .. 8,13,62,540
అప్రూవుకాబడిన సెక్యూరిటీలమీద ఋణములు ఓవర్‌డ్రాఫ్టులు, క్యాష్‌క్రెడిట్లు మంజూరు చేయబడును. వివరములు బ్రాంచి యే ఆఫీసుకైనా వ్రాసి తెలిసికొనవచ్చును.
ఎన్. గోపాల అయ్యర్, సెక్రటరీ.

రా జా స్నో

మొటిమలను పోగొట్టి అందము నిచ్చును
రాజాస్నో హైర్‌ఆయిల్

మీవళి బిడ్డకు చేయగలిగినది యిదియేనా

ఇంకా దుంపలో పెట్టుగా చేయూనిన పుస్తకము. మీరు అత్యంత ప్రియమైన మీ బిడ్డల సుఖమయజీవితానికి పునాది చేయండి. మీ పుత్రులిద్దరు, పుత్రికల వివాహాలు, అందరికంటె ముఖ్యంగా మీ మనశ్శాంతికి సరిగిన కష్టపడిన చేయండి. అది యిప్పుడే నెరవేర్చండి. వీ టన్నిటికి "సేమసల్" మీకు తోడ్పడగలదు.

సేమసల్

ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.
అగ్ని, ప్రమాదము, మోటారు, నౌక తదితర సాధారణ బీమాలు
నేషనల్ వైల్ అండ్ జనరల్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్,
7, కాపువీధి, ఎగ్మోరు, మద్రాసు.

కుష్ఠు, బొల్లి వగైరా
మేహవ్రణాలు, పగుళ్ళు, మచ్చలు మొదలైన వాటికి గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా

బెజవాడలో రేషనింగ్

గ్రామాల్లో ధాన్యసేకరణ

బెజవాడ: రేషనింగ్ అమలు జరుపుటకు ముందు ఆధ్రమం ఒక వలకు పరిపక్వ నిల్వచేయుట అవసరమని అభిప్రాయపడి, అధికారులు పలువురు గ్రామాల్లో ధాన్యసేకరణ చేయుచున్నారు.

ధాన్యం సేకరణార్థం నియోగి చబడిన తహశీల్దారుగారు ఇంతవరకూ 40 వేల బస్తాల ధాన్యాన్ని సేకరించినట్లు కంట్రోలుధికారు - తెలియుచున్నది.

స్థానికమిల్లులకి బస్తాల పరంచేసి బియ్యం తయారుచేయించుచున్నారు. ఈ పురము నకు మాసమునకు రేషనింగు లెక్కల ప్రకారం 18 వేల బస్తాల బియ్యం కావలసివుంటుంది. పరిస్థితి సౌకర్యములు బాగా ఏర్పడినందున గ్రామాలనుండి ధాన్యం నగరమునకు వచ్చుటలేదు. ఆ కారణముగ కొన్ని బియ్యం యంత్రాలు పనిచేయుటలేదు.

బియ్యం స్టాకు ఏర్పడగానే ఇక్కడి రేషనింగ్ అమలులోకి వస్తుంది.

నెల్లూరులో రేషనింగ్

బియ్యంధర హెచ్చింపు

నెల్లూరు: జిల్లాకలెక్టరుగారి అధ్యక్షతను, స్థానిక రేషనింగు అధికారుల సమావేశం జరిగింది. బియ్యంబస్తా (2 మణుగుల)ధరను 18 8-6 నుండి రు 18-14-6కు హెచ్చించుటకు నిశ్చయించిరి.

రేషనింగ్ అమలులోకి వచ్చింతరువాతి వీధివారికిమాత్రం కొంటెం ఇబ్బందిగా వుంటూవుంది.

ప్రస్తుతం ఈ పట్టణానికి రెండు నెలలకు సరిపడా బియ్యం స్టాకువున్నదని తెలియుచున్నది.

పాలకొల్లు ఆహారకమిటీ

శ్రీనివాసుల సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను పాలకొల్లు ఆహారకమిటీవారు సమావేశమై కలగుస్వేశ్వరరావు, కమల శ్రీరామమూర్తిగార్లను అధ్యక్షులు, కార్యదర్శులుగా ఎన్నుకున్నారు.

ఉపాధ్యక్షులుగా బొందాడ వెంకట్రాజుగారు, రామలింగేశ్వరరావుగార్లను సహాయ కార్యదర్శిగా ప్రేమ మృత్యుంజయుడుగారు, కోశాధికారిగా బంగారు విశ్వనాథంగారు ఎన్నుకోబడిరి. వీరుగాక మరి 7 గురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడిరి.

ప్రస్తుతం ఇవ్వబడుచున్న రెండు యూనిట్లచేమను కొయకష్టం చేయువారికి చాలదని, శ్రామికవర్గానికి పండినవారికి పెద్దవారికి మరి యూనిట్టు పిల్లలకు 2 యూనిట్లు ఇవ్వబడాలనీ, ధాన్యంధరను నిర్ణయించుటలో సంబంధితులు చేర్చక మినహాయించాలనీ, రేషనింగ్ ఏరియా పెరుపల భూములున్నవారు పట్నంలోకి ధాన్యం తెచ్చుకోడానికి సౌకర్యాలు కలిగించాలనీ, ఈ పట్నం మీద ఆహారధాన్యాలకొరకు ఆధారపడియున్న పల్లెల్లో ఎటనే ప్రభుత్వంవారు ధాన్యపు డిపోలు ఏర్పాటు చేయాలనీ, కోరుతూ తీర్మానములు చేయబడెను.

తాడేపల్లిగూడెంలో ధరల నిర్ణయ సలహా సంఘం

యిచ్చట ఫీమవరం డిప్యూటీ కలెక్టరు శ్రీ అమినుద్దీన్ సాహెబుగారి అధ్యక్షమున ధరల నిర్ణయ సలహా సంఘము సమావేశమైనది. వర్తకులను రైతులనుద్దేశించి మ 1 కి రు 5-4-0 చొప్పున ధాన్యమును ఖరీదు చేయమని సలహానిచ్చిరి.

తెనాలి రైస్‌మిల్లు కాలూ పనివాళ్ల సంఘము

తెనాలి, జూలై 21: స్థానిక రైస్ మిల్లు, కాలూ పనివారల సంఘం సాధారణ సభ్యుల సమావేశం కరంచెర్ల మంగపతిరావుగారి అధ్యక్షతను నిన్న జరిగింది.

నగరములో ఆరుచోట జరిగిన రేషనింగు స్కీమును అమోదించుచూ, కార్మికులకు మాత్రం దినమునకు 3 యూనిట్లు బదులు ఇప్పించవలసిందని అధికారులను కోరుతూ తీర్మానించినారు.

కట్టెలఇబ్బంది తొలగింది

నిడుబ్రోలు, జూలై 23: పొగాకు నిడుబ్రోలులలో 10 కట్టెల అడ్డీలుగలవు. యీ పది అడ్డీలలో 1 టికి పర్మిషను యివ్వబడెను. కొత్తవారికి యిచ్చినవి పాతవారికి పర్మిషను యివ్వబడినట్లు తెలిసినది.

పర్మిషను యిచ్చిన అడ్డీలకు అనుమతి లేకుండా కట్టెలు కొనుట నిషేధించుచున్నది.

వంటచెరకు

ప్రొద్దుటూరు, జూలై 21: వంటచెరకు కొరకు కట్టెలు కష్టముగా వున్నవి. ఈ పూటలో వంటకట్టెల వ్యాపారులు ఇచ్చుటకిష్టపడక కట్టెలు అంతా తీసుకొని పల్లెలకు ఎక్కువ ధరలకు అమ్ముచున్నారు. కట్టెలకుతూడ రేషనింగు చేయాలని పరవి ప్రజలకు వంటచెరకు అందచేసిన యడల సామాన్య ప్రజలు కష్టములు చాలా భాగము తగ్గును.

గుంటూరు స్త్రీల కళాశాల

ప్రిన్సిపాలు లెక్చరర్ల నియామకం

గుంటూరులో ఈ నెల 22 వ తేదీన జరిగిన లేడీ పోలక్ స్త్రీల కళాశాల గవర్నింగుబాడి సమావేశంలో ఈక్రింద నివియు మకాలు జరిగినట్లు తెలియుచున్నది:-

(1) శ్రీమతి ఆర్. పద్మజనాయకుడుగారు యం. ఎ. యల్. టి ప్రిన్సిపాలు

(2) శ్రీమతిపిళ్లారి కెట్టిరత్నమతిగారు బి. ఎ. (ఆనర్సు) మాథమాటిక్సు లెక్చరరు.

(3) శ్రీ సావిత్రిదేవి యం యస్. సి. (ఆనర్సు) లెక్చరరు.

(4) శ్రీమతి ఎ కామాక్షి యం యస్ సి (కెమిస్ట్రీ) లెక్చరరు.

(5) శ్రీమతి ఇందిరానందనం బి. ఎ. (ఆనర్సు) తెలుగు లెక్చరరు.

(6) శ్రీమతి హేమలత తీపరత్నం యం. ఎ. యల్. టి. హిస్టరీ లెక్చరరు.

(7) శ్రీమతి సరస్వాయి రూపరుండి యం. ఎ. ఇంగ్లీషు లెక్చరరు.

బెజవాడకు మరొక ఉన్నత పాఠశాల

గవర్నమెంటు పీటలోని మునిసిపలు బ్రాంచి స్కూలును హైస్కూలుగా మార్చుటకు ప్రభుత్వం వారు అనుమతించినారు. గతి సరు వారం, పురపాలకసంఘాధ్యక్షులైన రావుసాహెబ్ డాక్టర్ పి. గోవిందరాజులునాయుడుగారి అధ్యక్షతన ఉన్నత పాఠశాల తరగతుల ప్రారంభోత్సవం జరిగింది. స్థానికప్రముఖులు పలువురు పుస్సనంలో పాల్గొనిరి.

ప్రభుత్వంవారు మునిసిపల్ స్కూలును ఉన్నతపాఠశాలగా మార్చుటకు అనుమతి నిచ్చినందుకు పూజలు ఆనందోత్సవ భరితంగా ముగిసినవి. ఉత్తరువు నకు ఉపసంహరించుకొని మార్పుకు అనుమతి నిచ్చిరి.

తెనాలిలో కార్మికుల సమ్మె

తెనాలి: ఇక్కడి ఎరువుల డిపోలలో పనిచేయు కూలీలు, కాలువవద్దగల ఎరువుల బస్తాలతోలకంలో ప్రస్తుత మొసగబడుచున్న కూలీ చాలదని సమ్మె చేసినారు.

యజమానులు వేరే పనివాళ్లను పెట్టి పని సాగించుచున్నారు. సమ్మె చేసిన కూలీల పరిష్కారం కోసరం తమ యూనియన్ ద్వారా పనిచేయుచున్నారు. ప్రస్తుతం డిపోలలో పనిమాత్రం మామూలుగా జరిగిపోతూనే వుంది.

తెనాలిపట్టణ గుమాస్తాల మహాసభ

తెనాలి, జూలై 22:—తెనాలిలో శ్రీ కన్యకాపరమేశ్వరి సత్రంలో తెనాలిపట్టణములోని అన్నిశాఖలకు చెందిన గుమాస్తాలందరు శ్రీ కొల్లిపర శ్రీరామమూర్తిగారి అధ్యక్షతను సమావేశమై ప్రతి ఆదివారమునాడు గుమాస్తాలపరికి శెలవుదినముగా ఏర్పాటుచేయాలని తీర్మానించుకొన్నారు పదవ తీర్మానానికి యజమానులామోదించారు.

రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

హిందుపురం: స్థానిక కన్యకాపరమేశ్వరీ ఆశ్రమ వార్షికోత్సవము ఈ 18 న జయప్రదంగా జరిగింది.

బళ్ళారి, జూలై 21: స్థానిక పురపాలకోన్నత పాఠశాల పాత విద్యార్థి సంఘ రజతజయంత్యుత్సవ ఏటాజరుపబడెడి "కవుల వారము" ఈ సోమవారం ప్రారంభమయ్యెను.

కడప: ఈ జిల్లా ఆరోగ్యశాఖోద్యోగుల సమావేశం రాష్ట్రసాహెబ్ పి రాఘవరెడ్డిగారి అధ్యక్షతను ఇచట 20 వ తేదీ సమావేశమయ్యెను.

నంద్యాల: కర్నూలు జిల్లాలో కస్తూరిబా స్మారకనిధి వసూలు చేయుటకు ఒక సంఘం సంపత్కుర్తి రెడ్డిగారి అధ్యక్షతను ఏర్పడింది.

మచిలీపట్నం: "కస్తూరిబా బాలమందిర్" అను పేరుతో కస్తూరిబాయిగారి స్మారకచిహ్నముగ ఒకవిద్యాలయం శిశువులకొరకు నిర్మించుటకు ఇచ్చట ఒక కమిటీ యేర్పడి యోచనలు చేస్తున్నారు.

నంద్యాల: ఆర్. నారాయణగారి అధ్యక్షతను జరిగిన స్థానిక బస్సు యజమానుల సభలో అంచెకి బస్సులనూచ్చి ఒక యూనియన్ ఏర్పరచి, రాష్ట్రరు చేయించి ఆ యూనియన్ యాజమాన్యమున బస్సులను నడుపుటకు తీర్మానించిరి.

పాలకొల్లులో దారుణహత్య

ఒకవైశ్యస్త్రీ, ఒకయువకుని విషాదమరణం

పాలకొల్లు: దుర్వ అనే గ్రామంకన్న 22 వ తేదీ రాత్రి పాలకొల్లు కలుపాకాకద్ద ఒక వైశ్యయువతి కత్తితో పొడిచినదనీ, ఆమె వెంటనే మరణించినదనీ తెలియుచున్నది. ఈ సంఘటనకు పూర్వం ఆ వైశ్యయువతి సమీపములో ఉన్న ఒక యువకునిచూచి, ఆమెనిని ఆ వైశ్యయువతే నని భ్రమించి ఆ యువకుని ముందు పొడిచినదనియు, తరువాత ఈ వైశ్యస్త్రీని కనుగొని ఆమెను పొడిచెననియు తెలియుచున్నది. వైశ్యస్త్రీ, యువకుడు వెంటనే మరణించెనట. స్థానిక పోలీసు ఇన్‌స్పెక్టరుగారు గ్రామ పంచాయతీని అప్రమత్తుని చేసిరి. పోలీసువారు కేసువిచారణ చేయుచున్నారు.

మోటారు కండక్టరుకు శిక్ష

రాజమండ్రి: పేకమహిషాడీస్ అను మోటారు కండక్టరు ట్రిప్ సంతకము చేయుట మరచిపోయినందున అతనిపై తాడేపల్లిగూడెం పోలీసువారు బనాయించిన కేసును స్థానిక సబ్‌మేజస్ట్రేటు శ్రీ యమ్. రంగారావుగారు విచారించి ముద్దాయికి రు 80 లు జరిమానా విధించిరి. టి. వంకటేశ్వర్ అనువానికి కూడ మోటారు సైకిల్‌సు ఆక్సిడెంటు రు 30 లు జరిమానా విధించిరి.

ఆర్యవైశ్య యువజన మహాసభ

తెనాలి, జూలై 22: కురిచేడు గ్రామములో జరిగిన 10 వ ఆర్యవైశ్య యువజన మహాసభ సెంట్రల్ కమిటీకి శ్రీ త్రిపురమల్లు లక్ష్మీనృసింహస్వామిగారి స్థానే ప్రధాన కార్యదర్శిగా శ్రీమతి కొల్లా కనకవల్లి తాయారమ్మగారిని నామినేట్ చేసితి మనియు, సదరు కమిటీకి సంబంధించిన కార్యాలయం తెనాలికి మార్చవలసినదనియు, ఆర్యవైశ్య యువజన ప్రాథమిక సంఘాలవారందరు తెనాలి కార్యాలయం అడ్రసుతోనే ఉత్తరప్రత్యుత్తరాలు జరపవలెననీ శ్రీ కొల్లా కాశీవిశ్వనాథం గుప్త 10 వ ఆర్యవైశ్య యువజన మహాసభాధ్యక్షులు తెలియజేయుచున్నారు.

రేడియోలైసెన్సీల సమావేశము

గుంటూరు: ఇచటజరిగిన రేడియోలైసెన్సీల సమావేశములో ప్రభుత్వంవారు వెంటనే ఆంధ్రదేశమునకు ప్రత్యేకరేడియోస్టేషనును ఏర్పాటుచేయవలసిందని అధికారులను కోరుచూ తీర్మానించిరి.

తెలుగుప్రోగ్రాములు, మదరాసు కేంద్రములో ఎక్కువ చేయవలసిందని కోరుచూ మరొకతీర్మానంచేశారు. ముఖ్యముగా శని ఆదివారములందు అయినా అధిక భాగం తెలుగు ప్రోగ్రాములకు వినియోగించవలసిందనికూడా కోరినారు.

25 వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ

ఆహ్వాన సంఘసమావేశం

సింగరేణికాలరీస్, జూలై 22: నేటి ఉదయం 10½ గం. స్థానిక హిందూ వర్తక గ్రంథాలయ భవనమున పౌరుల సమావేశము శ్రీ గోపు ఆదినారాయణగుప్తగారి అధ్యక్షతను జరిగినది.

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంగారు మహాసభల నిబంధనల చదివిరి. ఆహ్వాన సంఘమునకు క్రింది ఉద్యోగులు యెన్నుకొనబడిరి.

అధ్యక్షులు శ్రీ పరసాకిషన్ రావుగారు, కార్యదర్శి కోదాటి నారాయణరావుగారు, సంయుక్త కార్యదర్శులు, ఆకుల లక్ష్మీనారాయణ గుప్తగారు, గోపు ఆదినారాయణగుప్తగారు.

సమావేశము జూలై 20, 21 తే జరుపుటకు తీర్మానించుచు, అధ్యక్షులుగా నిజాం రాష్ట్రాంధ్ర పితామహులు శ్రీ మాడపాటి హనుమంతరావుగారిని యెన్నుకొనిరి. ఆంధ్రదేశగ్రంథాలయ సంఘ కార్యదర్శి వందనసమర్పణతో సభ ముగిసినది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

గవర్నరుకి దీలిటు బిరుదు

చిత్తూరు, జూలై 21: ఆంధ్ర విశ్వవిద్యాలయం పట్టప్రదానోత్సవం నవంబరు 18 వ తేదీన జరగును. గవర్నరుగారు అధ్యక్షత వహింతురు. ఆ సభయందు గవర్నరుగారికి డిలిటు గౌరవపట్టము నొసంగుటకు సిండికేటు తీర్మానించెను. గవర్నరుగారు కంగీకరించిరి.

అగ్నిప్రమాదాలు

ఏనుగుల మహాల్‌లో వెయ్యి రూపాయిలనష్టం

కూర్పుగోదావరి జిల్లా ఏనుగల మహాల్ గ్రామంలో 8 ఇండ్లు నష్టంటుకొని తగులబడిపోయినవి. సుమారు వెయ్యిరూపాయిలు నష్టం ఉంటుంది.

ఈ సందర్భంలో గ్రామప్రజాపరిషణ దళంవారు బహుసమర్థతతో పనిచేసిరి.

బదరు సమీపంలోని మొర్వగ్రామంలో 21 తే 2 గడ్డివాములు, ఒక వసతి గృహము నిప్పంటుకొనెను. బందరునుంచి మంటలార్పేదళం వారువచ్చి రగం పర్యంతం పనిచేసి అగ్నిజ్వాలలనార్పిరి.

దళాధికారులు పి. వి. సుబ్బారావు, యమ్. వి. రంగారావుగార్లు, వారి సిబ్బంది ప్రశంసనీయముగ పనిచేసిరి.

వెటర్నరీ కాలేజి విద్యార్థుల సెలెక్షన్

చెన్నపురి, జూలై 24: మద్రాసు పశువుల చికిత్సా కళాశాలకు విద్యార్థులను సెలెక్టు చేయు నిమిత్తము, కళాశాల ప్రిన్సిపాలు డా॥ యస్ నారాయణగారు 28 న బెజవాడకు వచ్చి 30 మంది విద్యార్థులను సెలెక్టు చేసిరి.

తెలుగుజిల్లాలనుండి 45 మంది విద్యార్థులు సెలక్షనుకుగాను వచ్చిరి. పూర్వం కంటే ఎక్కువమంది విద్యార్థులను చేర్చుకొనుటకు కళాశాలలో ఏర్పాట్లు చేయబడినట్లు తెలియుచున్నది. తెలుగుజిల్లాలనుండి 30 మందిని, దక్షిణ జిల్లాలనుండి 30 మందినీ సెలెక్టు చేయుదురట.

కొమర్రాజు లక్ష్మణరావు వర్ధంతి

బెజవాడ: రాబోవు జూలై 18 వ తేదీన కొమర్రాజు లక్ష్మణరావుగారి 21 వ వర్ధంత్యుత్సవమును జరుపుటకు విపులమైన ఏర్పాట్లు జరుగుచున్నవి.

అయ్యదేవర కాళేశ్వరరావు, డాక్టర్ ఆచంట లక్ష్మీపతి మున్నగు ప్రముఖులతో ఒక కమిటీ యేర్పడినది.

రాడికల్ డెమోక్రాటిక్‌పార్టీ

గుంటూరు జిల్లా సభకు ఏర్పాట్లు

జూలై 15, 16 తేదీలలో గుంటూరు జిల్లా రాడికల్ డెమోక్రాటిక్‌పార్టీ సభను జరుపుటకు తెనాలిలో ఏర్పాట్లు జరుగుచున్నవి. ఆవుల గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతన స్వాగతసంఘము ఏర్పడినది. యస్. సూరిగారు ఆహ్వానసంఘ కార్యదర్శిగానూ, యస్. సుబ్బారావుగారు కోశాధికారిగాను ఎన్నుకోబడిరి.

యం. వి. శాస్త్రిగారు సభప్రారంభకులుగాను అబ్బూరి రామకృష్ణరావుగారు అధ్యక్షులుగాను ఆహ్వానింపబడిరి.

ఉడిలో పండిత సన్మానం

ఉడి: స్థానిక విద్యావికాస సమస్థవారు హైదరాబాదు నిజాం కళాశాల ప్రధాన సంస్కృతాంధ్ర ఉపన్యాసకులు విద్వత్కవిరాజ, కవికులశేఖర పరిపల్లి విశ్వనాథశాస్త్రిగారిని సన్మానించిరి. సన్మానసభను స్థానిక సబ్ డివిజనల్ ఆఫీసరుగారు అధ్యక్షత వహించిరి.

శ్రీ శాస్త్రిగారు గీతాభ్యుదయమును గూర్చి ఉపన్యసించిరి.

కీ॥ శే॥ సుబ్బమాంబ

శ్రీమతి గోపరాజు సుబ్బమాంబగారు వారి 88 వ ఏట ఇలపర్రు గ్రామంలో మరణించిరి. కాంగ్రెసుయందు వీరు చాలా అభిమానంతో వుండేవారు.

మదరాసు ధరలు

మదరాసు, జూలై 26:

వేడుపెసగ: (531 పౌండ్ 1 కి ఎత్తుకాస్తా గిర్దంగుండు) క్రొత్తరకం పెషినపట్టు డిలాక్సిమెంటు 71-0-0: 72-8-0 వేడుపెసగ మూవె(ఇంగ్లీషు కాండి 500 పౌండ్ గంటి) 1 కి పెద్దరకం 160-0-0 ఎగుమతిదారు పేర్పు టాపులో పవా 165/ - 166 రెంకాయమూవె 38 పౌండుగలదన్నా 1 కి 18-5-9 కొబ్బరి కాయలు (పిలేమ రకం) 1100 కి 130-0-0, 150-0-0: రెండో రకం కొబ్బరిచెట్టు 95-0-0, 105-0-0: ఆముదము (సిల్ డిలెవరి) సరుపెట్టిన పర్ గాండ్లీషు కాండి 500 పౌండుగంటి 11 వ రకం 204-0-0

చక్కెర: రాజాపూరు 46 0-9- 49-2-9 బంగారు, వెండి: పవరము 1 కి (చిల్లరగా) 50 6-0 పెద్దబంగారు తులం 72-14-0: వీసమెంటి తులము 100 కి (రెండు) 130 0-0 తులంవెండి 1 కి 1-5-0.

పేర్పుదారు, ప్రత్యేకం.

మదరాసు నూలుధరలు: మధ్యరకపు బట్టలు

నెం. 40 రాజుపేట	..	21-6-0.
నెం. 40 కోడమంబర	..	21-6-0.

ఈ ప్రసన్నమైన టాయిలెట్ సబ్బు, మామూలు బట్టల సబ్బుకన్న యెక్కువ ఖర్చుపడి కాబట్టిన మీరు నమ్మరేమో? అట్లయితే నేను యీశ్రేష్ఠమైన సబ్బును వాడి సౌఖ్యము లాభములు పొగొట్టుకొనవలదు? దాని సరుకు అలసిన నా శరీరమును మంగ సుత్రపరచి పాయి నొదలుకొనుచున్నది! చెమ్మగునుండి చిటచిట మనిపించు యితర సబ్బులవలె గాదు! ఈ 'రాజా' బ్రాండు సబ్బు యితర గోద్రేజ్ టాయిలెట్ సబ్బులవలెనే నూటికి నూరు పాళ్లు శుద్ధమైనది సబ్బునియు కేవలము దలువవలెయు మూలికా తైలములలో (టాయిలెట్‌సబ్బు చేయులదవలసినరీతిగా) మిక్కిలి శ్రద్ధగా చేయబడినదనియు చెప్పదురు. బట్టల సబ్బులలోవలె బిటిలో 40 పాళ్లు నీళ్లుండవు. దాని మధురసుగంధము నాసా రంధ్రియములకు ఆహ్లాదము కలిగించును. దాని ఆకారము చక్కనింపుగా నుండును. ముందుగనే నాకు తెలిసినట్లే, మామూలు గుడ్డలసబ్బు ఖరీదుకే దొరకు యీప్రత్యేక టర్కిషుబాత్ సబ్బు వాడక, యితర పనికిమాలిన సబ్బులలో నా మూడవశరీరము నకు యింత హానిచేసియుండెడివాడనుగను. నేనను యెప్పుడు వాడనుండుటకన్న, ఆలస్యముగా వాడుటైనను మంచిది.

గోద్రేజ్ ఫ్యామిలి: చౌకధరకు శ్రేష్ఠమైన టాయిలెట్ సబ్బు. ఆర్డరు చేయుటకు ముందు నువాసన చెడ చల్లుచుండును.

నెం. 1 'పత్తి' లిండ(స్కిం) టర్కిష్ బాత్ షేవింగ్ స్టిక్ షేవింగ్ క్రీం

నెం. 2 . కాండల్ . ఫ్లోరిడా . సాండల్ వుడ్ . ఫ్లోరల్ . బాత్ . ఫేస్ పౌడర్ . షేవింగ్ బ్రష్ . షేవింగ్ క్రీం

నూటికి నూరుపాళ్లు పరిశుద్ధమైనదనియు, బంగారుపూతలవ్రాయ దగినదనియు గ్యారంటీ యివ్వబడినది.

Godrej గోద్రేజ్
Turkish Bath
టర్కిష్ బాత్
టాయిలెట్ సబ్బు
గోద్రేజ్ సోప్సు లిమిటెడ్, కోయంబత్తూరు (3, థామస్ స్ట్రీట్.

వర్జీనియా పొగాకులో లభ్యమునంతే ఉత్తమ తరగతి ఆకులనుంచి తయారుచేయబడినవి. ప్లేయర్సు వర్జీనియా సిగరెట్లు చట్టమనుమతించిన గరిష్ఠప్రమాణమువరకు అమెరికానుంచి దిగుమతియగు పొగాకు కలుపుకు సిద్ధముగ వర్జీనియా పొగాకులనుంచి తయారుచేయబడినవి.

భారత స్వరాజ్యం

విదేశ విద్యార్థుల సానుభూతి

లండను, జూను 24: ఇండియా భావి స్వాతంత్ర్యం, భావి ప్రపంచ స్వాతంత్ర్యానికి సోపానం అంటూ రెండేళ్లు బ్రిడ్జు మన్ నేడోక విద్యార్థుల సభలో ప్రసంగించాడు. అనేక దేశముల విద్యార్థి సంఘముల ప్రతినిధులు ఈసభ నలంకరించారు. యుగోస్లావియా ప్రతినిధి యిలా అన్నాడు:

"స్వేచ్ఛగల ఉత్పాహభరిత ఇండియా కృషి మరొత్తరంగా వుండగలదు."

అ. భా. రేడియో అభివృద్ధి

రేడియో డైరెక్టరుజనరలు వివరణ

ఢిల్లీ, జూను 23:—అ. భా. రేడియో యుద్ధప్రయోజనార్థం నేడు ఏ ఐ ఆర్. డైరెక్టరు జనరలు ఎ. ఎస్ బుఖారీగారు పత్రికా ప్రతినిధులకు వివరించి చెప్పారు. యుద్ధం ప్రారంభమైన సమయమున అ. భా. రేడియోవారు దేశములోనూ, విదేశములోనూ వార్తలను ప్రసారము గావించుచుండిరి. ఇప్పుడు నాట్టు ఖండములలో వార్తలను ప్రసంగపడేయగల అత్యంత శక్తివంతములైన వార్తా ప్రసారణ యంత్రములు కలవు. ఇప్పుడున్న 20 యంత్రములలో 9 డిల్లీలో నున్నవి అని బుఖారీగారు చెప్పిరి.

అ. ప్రె

డా॥ జయకరు, రాజ్వెల్టు ప్రతినిధి సభాషణలు

బొంబయి, జూను 23: యూనైటెడ్ ఆధ్యక్షుని ప్రతినిధి కాబోటెల్రీగారు నేటి సాయంత్రం డా॥ యం. ఆర్. జయకరుగారి యింటివద్ద వారితో సంభాషణలు జరిపిరి. ప్రస్తుత దేశపరిస్థితులను గురించినీ, గాంధి - రాజప్రతినిధి లేఖలనుగురించినీ మాట్లాడినట్టు తెలుస్తున్నది. యు ప్రె.



గోదావరి పుష్కర దృశ్యములు, రాజమహేంద్రవరం

ఆహార పదార్థముల కొరత

విచారించుటకు కమిషను

న్యూఢిల్లీ, జూను 23: ఆహార పదార్థముల కొరతకును, తరువాత చెలరేగిన అంటువ్యాధులకును, ముఖ్యముగా 1943 సం॥పు బెంగాలు క్షామమునకును కారణములను విచారించి నివేదిక సంపుటకును, తిరిగి యిట్టి పరిస్థితులు యేర్పడకుండ సలహాలు సూచించుటకును ఒక విచారణ సంఘము నేర్పరచుటకు ఇండియా ప్రభుత్వమువారొక ఆర్డినెన్సు జారీచేసియున్నారు. గత నవంబరు మాసాంతమున ప్రభుత్వమువారు కేంద్రశాసనసభనాలు కొనసంగియుండిన వాగ్దానము ననుసరించి ఈ కమిషను యేర్పరుపబడుచున్నది. అ. ప్రె.

మదరాసు బీచిరోడు నేపియరు బ్రిడ్జి నుంచి సెనేటు హౌసువరకు జులయి 1 నుండి మూసివేయబడును. రాకపోకలుండవు. వాలాజారోడు నుండి బీచిరోడులోకి రావచ్చును. ఆదమ్సురోడునుండి వాలాజా రోడులోనికి పోవచ్చును.

విద్యార్థిచే అయ్యవారికి కొరడాదెబ్బలు

చాలినన్ని మార్కు లివ్వనందుకుగాను

పాట్నా, జూను 24:—నకు మార్కు లివ్వక పోవటంచేత మెట్రిక్యులేషన్ పరీక్షకు కూర్చొనుటకు వీలుకాలేదనిన్నీ, అందువల్ల తనజీవితం పాడైనదన్నవ్యాజంమీద ఒక హైస్కూలు విద్యార్థి అయ్యవారిని కొరడాతో కొట్టెనట.

దినపూరు సబ్ డివిజనల్ మేజస్ట్రేటు కోర్టులో స్థానిక హైస్కూలు అసిస్టెంటు హెడ్ మాష్టరు దెబ్బలుతిన్న తన కథను వివరించాడు.

విద్యార్థి వుపాధ్యాయుడికి వ్రాతకూలకము తుమాపణచెప్పుకొని అందులో తన దుర్నడతకు పశ్చాత్తాపాన్ని వెలిబుచ్చెను. వుపాధ్యాయుడాక్షమాపణను ఆమోదించెను.

'ఆధునిక రాబరు బ్రూసు' మరణము

కలకత్తా, జూను 24: కాళీ మోహన్ దే అను 50 యేండ్ల వ్యక్తి కలకత్తా మెడికల్ కాలేజి హాస్పత్రిలో గురువారం మరణించినాడు. ఇతడు 19 సార్లు బి. ఏ. పరీక్షకు కూర్చొని, గత సంవత్సరమే బి. ఏ. ప్యాసుచేసినాడు.

గత మార్చినెల డాక్టరు బి. సి. రాయిగారు కౌన్సిలుకు ఉపన్యాసంలో ఈతని పట్టుదలను ప్రశంసించి, 'ఈతనిని 'ఆధునిక రాబర్టు బ్రూసు' అని వర్ణించెను.

పంజాబ్ ప్రధాని-జిన్నాతగాదా

మధ్యవర్తిపరిష్కారానికై సూచన

లాహోర్, జూన్ 24: ముస్లిం లీగ్ నియంత జిన్నాకూ తనకూ కలిగిన వివాదాన్ని పరిష్కరించడానికి ఫెడరల్ కోర్టు ముస్లిం జడ్జి ఒకరు, లేదా ఉభయులకు అంగీకృతమైన ఒక హైకోర్టు ముస్లిం జడ్జి మధ్యవర్తిగా వుండడం బాగా వుపటుందని దానిని లీగ్ పక్షం అంగీకరించవచ్చునని నేడు పంజాబ్ ప్రధాని ఒక సూచనచేశాడు.

కాగితంకొరత ఆర్డరు

వాయిదావేయడము

ఢిల్లీ, జూను 24:

కాగితం కంట్రోలు (ఎకానమీ) ఆర్డరు వాయిదా వేయాలని బొంబాయినుండి వచ్చిన విన్నపాలను సానుభూతితో విచారించి ఉద్దేశం ప్రభుత్వం వారికి లేదని తెలియుచున్నది. ఢిల్లీలోను, యితరచోట్లను చాల వారపత్రికలకు యింపుడు అచ్చుపేస్తున్నట్లు వేలాఖరు వరకు వేయుటకు అనుమతించబడెను. (ఆర్డరు 11 వ తేదీన అమలుజరిగింది) ఇంక యితర పత్రికలకు అట్టిసౌకర్య మెసంగబడదు.

కాగితములకోటా లేనటువంటి పత్రికల ప్రతినిధులసభ జులయి 9 వ తేదీన జరుగునని ప్రకటించబడెను.

కాగిత-కంట్రోలు ఆర్డరుకు వర్తకుల అసమ్మతి

బొంబాయి, జూన్ 23: 1944 సం॥పు కాగితపు కంట్రోలు ఎకానమీ ఉత్తరువు అమలును, సదరు ఉత్తరువువల్ల నష్టపడు వారికిని, అధికారులకును రాయబారములు జరుగువరకు ఆపివుంచవలెనని సూచించుచు భారత వర్తకమండలి కార్యార్థములవారు ఇండియాప్రభుత్వమువారికి తంతివార్త నంపియున్నారు. ఉత్తరువునందలి పరతులు చాల తీవ్రమైనవనియు, అనాచారణీయమైనవనియు, చాలమందికి నష్టము కలుగజేయుననియు వారు తెలుపుచున్నారు. అ. ప్రె.

ప్రతిష్టంభన పరిష్కారం

శ్రీపామీదత్తుగారి సూచనలు

లండను, జూను 25: 'భారతరాజకీయ సమస్య పరిష్కారము కుటకరమని బ్రిటిషు ప్రజలలో కొన్ని వర్గములవారికి నమ్మకమేర్పడుచున్నది. ఆశాజనకములగు సూచన లిదివరకే కానవచ్చుచున్నవి' అని నేటి ఉదయము భారతి విద్యార్థినుండలి వారాంతపుభోజనలో నపన్యసించుచు పామీదత్తుగారు చెప్పిరి. సమస్యా పరిష్కారమునకు దత్తుగారు ఈ క్రింది సూచనలు గావించిరి: (1) రాజకీయఖైదీల విడుదల (2) కాంగ్రెస్ మహాసభతో రాజీపడు నుద్దేశ్యముతో విడుదలయైన కాంగ్రెస్ నాయకులతో కలసి పరిస్థితులను పునర్విచారించవలెను (3) దేశీయసమస్యలను దేశరక్షణ సమస్యలను పరిష్కరించుటకు గాను భారత సంపత్తిని సమీకరించు నవకాశము కాంగ్రెసువారి కొసంగవలెను.

12 విశ్వవిద్యాలయ సంఘముల ప్రతినిధులను విద్యార్థులు సభలో పాల్గొనిరి.

విజయమునకు జాతీయప్రభుత్వ మవసరము

అ. భా. ట్రేడ్ యూనియను కాంగ్రెస్ అధ్యక్షుడైన ఎస్. ఏ. డాంగ్ గారు ఉపన్యసించుచు యిట్లు చెప్పిరి: అపనమ్మకము ప్రబలియున్నన, బొగ్గు పరిశ్రమలో విషమస్థితి యేర్పడినను, జీవితవ్యయము పెరిగిపోయినను, మా దేశస్థులు స్వయముగా ఆహారసంఘముల నేర్పరుచు ఉద్యమమును ప్రారంభించిరి. ఈ సంఘములు అధికారులతో సహకారభావమున మెలగి వర్తకుల అకార్యములను బట్టలించి దొంగ వ్యాపారము నరికట్టుచున్నవి. అన్ని ముఖ్య పక్షములవారితో కూడిన జాతీయ ప్రభుత్వ మేర్పడినయెడల భారతదేశములో విశేష జనాష్టమును లేకుండ ఈ ఫాసిస్టు ప్రతికూల యుద్ధములో సత్వర విజయము చేకూరగలదు. ఈ సమస్యా పరిష్కారమునకు ముఖ్య ఆటంకము భారతీయులు కారు. నిజపరిస్థితులు బ్రిటిషు జనసామాన్యమునకు తెలియకపోవుటయే ముఖ్య ఆటంకము. ఇప్పుడు వారికి నిజస్థితులు తెలియుచున్నవి.'

భారత ప్రజలు సంప్రదాయసిద్ధముగా ఫాసిస్టు ప్రతికూలవాదులనియు, చైనా, అబిసీనియా, స్పెయిను దేశములలో ఫాసిస్టులను ప్రతిఘటించి పోరాడినవారి పక్షము వహించినట్లు భారతీయులు ప్రకటించియుండిరనియు డాంగ్ గారు చెప్పిరి.

అ. ప్రె.

శ్రీ మేడేపల్లి నరసింగరావుగారి వీణకచేరి

చెన్నపురి, జూను 25:— విజయనగరం వాస్తవ్యులు వైణికవిద్వాన్ శ్రీ మేడేపల్లి నరసింగరావుగారు మొన్న సాయంత్రం చెన్నపురి ఆంధ్రమహాసభా భవనంలో రెండుగంటలసేపు చక్కని వీణకచేరి జరిపారు. శ్రీ బులుసు సాంబమూర్తిగారు అధ్యక్షత వహించారు. వైణికుల ప్రతిభను ప్రశంసించారు.

నూలు ధరలు

నూలు వ్యాపారస్తులు మిల్లుకి కాని, యితర నేతగాండ్రకుగాని బట్టల నేతకై నూలు అమ్మినపుడు ఎక్కు మిల్లు ధర ఆ పైని నూటికి 3 లేక 7½ వంతు అధికంగా ధర పుచ్చుకొని అమ్మవలెనేకాని పూర్తిగ రిటేలు ధర పుచ్చుకోరాదనియు, మిల్లు సరకు వాడే సామాన్య వ్యక్తిగ నెంచబడరాదనియు టెక్స్టైలు కమిషనరుగారు ప్రకటించిరి.

బొంబాయి మార్కెట్ ధరలు

బొంబాయి, జూన్ 26:

వండి హాజరు	123-2-0
,, సెటిల్మెంటు వాయిదా	124-10-0
బంగారు హాజరు	72-1-0
,, సెటిల్మెంటు వాయిదా	72-4-0
సవరను	50-0-0

నేటి ప్రత్తిధర

జూలై ,, రు.	407-8-0
సెప్టెంబరు	426-8-0

స్థానిక వార్తలు

మదరాసు, జూన్ 26:

నారాయణబాబులో (మవుంటురోడు) సెంట్రలు ఎ. ఆర్. పి. స్టోర్సునుండి బాటరీలైటు బల్బులు దొంగిలించబడినవి.

రోడు ప్రమాదాలు

జూను 23 తో అంతమయ్యేవారము నందు మదరాసులో 38 రోడు ప్రమాదాలు జరిగినవి. అందు 16 గురు గాయపడిరి.

24 సాయంకాలం సుంగంబాకంలో ఒక మిలిటరీలారీ తిరుగబడి 10 మంది గాయపడి మద్రాసు ఆస్పత్రిలో చేర్చబడిరి.

దేశీయ వైద్య పాఠశాల

మదరాసులోని ప్రభుత్వ వైద్య పాఠశాలయందు సంస్కృతంలో అత్యధిక స్థాయిలో నున్న నల్గురు విద్యార్థులకు నెలకు రూ 20 చొ॥ న స్కాలరుషిపును ప్రభుత్వంవారు ఏర్పాటుచేసిరి.

కార్పొరేషను తెలుగు బాలికా పాఠశాల

మదరాసు కార్పొరేషనువారు 26 తే సాయంకాలం 108, వరదాముత్యప్పనీధియందు తెలుగు పిల్లలకొరకు 5 వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లీషు నేర్పు పాఠశాలను స్థాపించెదరు. అడిషనులో తెలుగు పిల్లలంతా యెక్కువగా చేరగోరుచున్నారు.

ఒ. పుల్లారెడ్డిగారి ప్రశంస

ఒ పుల్లారెడ్డి కమిషనరు సేవను కొనియాడుటకు కార్పొరేషను ప్రత్యేక సభ 29 తే జరుగును.

"అమ్మో" అనరాదు

సి. పి. దేశాయిగారు, కంట్రోలరు జనరలు ఆఫ్ సివిలియన్ సప్లయిసు మొన్నను అధికులాభాల నిరోధం ఆర్డినెన్సు సలహా సంఘం సభలో మాట్లాడుచు వర్తకులు, తమవద్ద మామూలుగ కొంటున్నవారికి సరకు యిస్తాంగాని యితరులకు ఇవ్వము. అని కొందరికి సరకు నిరాకరించుట నేర మనునని చెప్పిరి. అదివరకు అధిక ధరలకు కొన్నవారు యిపుడు ప్రభుత్వ నిర్ణయధరలకు విక్రయించుట నష్టంగా వుంటే, రాష్ట్రప్రభుత్వంవారు రేటు సవరించుటకు అధికారం గలదనిరి.

ఎక్సైజు సామాను వర్తకులు, కనరా వాణిజ్యసంఘంవారుగూడ దేశాయిగారితో వేరువేరుగ చర్చించిరి.

కీ॥ శే॥ రావుసాహెబు, కె. రంగయ్య నాయుడుగారు, (కీ॥ శే॥ కె. శ్రీరాములు నాయుడుగారి తమ్ముడు) తిరుపతి దేవస్థాన ఫీస్కారు 23 రాత్రి మదరాసులో చనిపోయిరి.

'తాన్ సేన్'

సాగర్‌లో రంజిత్ వారి 'తాన్ సేన్' చిత్రం రెండోవారం ప్రవేశించింది. జయంత్ దేశాయి డైరక్టరు. తాన్ సేన్ - సైగల్ తానీ - ఖుర్షీద్ అక్బర్ - ముబారక్ నటించారు ఖుర్షీద్ సంగీతామృతాన్ని వర్షించింది. ముబారక్ హుజూరుగా నటించాడు ఇక సైగల్ మాట వేరే చెప్పవలసిందే మరి.

దాక్షిణాత్యులకు త్యాగరాజనెటి కాడో బౌత్తరాహులకు తాన్ సేన్ అట్టివాడు. తాన్ సేన్ బ్రాహ్మణబాలుడు- తన సరళు- సహచారిణి అయిన తానీనివిడచి అక్బర్ పాదుషా సన్నిధిన ఆస్థానం విద్వాంసుడౌతాడు ఇంతలో పాదుషా కూతురుకు జబ్బుచేస్తుంది. చక్రవర్తి కాళ్లా వేళ్లా పడగా, తానీ విరహంతో పాడటం మానేసిన తాన్ సేన్ దీపకరాగం పాడతాడు ఆరిపోయిన దీపాలు వెలుగుతాయి. పాదుషా కూతురారోగ్యం సమకమవుతుంది తాన్ సేనికు ఆదేవత హెచ్చరిస్తుంది. 'తానీ పాడి అంటూ తానీ వున్నతాళకు వస్తాడు. మేఘమల్హార్ రాగం పాడి మేఘాలను రప్పించి వర్షంకురిపించి ఆతని తాపాన్ని అణచి సుఖంగా కాలక్షేపం చేస్తూవుంటాడు. ఇట్టి రసవత్తర గాథనరంగులో వారు చక్కగా చిత్రించారు.

కోవూరులో రష్యా యుద్ధదినం నివేదించారు

స్థానిక కమ్యూనిస్టులు 22-6-44 తేదీన రష్యా యుద్ధదినాన్ని జరుపదలచి సభను ఏర్పాటు చేశారు. చాలమంది ప్రజలు సభాస్థలానికి వచ్చారు. వుపన్యాసకులూ వచ్చారు సభ ప్రారంభించబోవు సమయానికి పోలీసులు వచ్చి సభ జరుపరాదంటూ అడ్డుగించారు. మొదట బుర్రకథ మాత్రం చెప్పుకో వచ్చునన్నారు. కాని కథప్రారంభించబోవుసమయానికి అది గూడా కూడదన్నారు.

మేస్త్రీకి కఠినశిక్ష

చిన్న కొత్తిలికి ఫామిన్ కాంపులో మేస్త్రీగా వుంటూవున్న శ్రీ బళగోటు గౌడు 477 ఏ. (ఐ. పి. సి) కింద ఒక సంవత్సరము కఠినశిక్ష విధించినట్లు మేజస్ట్రీటుగారు తీర్పుచెప్పారు. ముస్తరురోలు నందు సినీమానటులపేర్లను ("కాంచన మాల—కన్నాంబ" మొదలగువారిపేర్లు) లేని వారిపేర్లను చేర్చి అధికంగా ద్రవ్యం పుచ్చుకున్నాడని చార్జి మోపబడెను.

ఔమనివారణ కేంద్రకేసుల విచారణ

ఆదవాని, జూను 24:—నేడు స్పెషల్ ఫస్టుక్లాసు మేజస్ట్రీటుగారు ఔమ నివారణ కేంద్ర కేసులను విచారించారు. సి. సి. నెం 11/44 లో ముద్దాయిలు శ్రీ రంగనాథాచార్యులు- శివప్పగార్లు యల్. ఎస్. వైద్యనాథయ్యర్ గారి సాక్ష్యము ముగించిన తరువాత ఈ కేసు 10 వ తేదీకి వాయిదా వేయబడెను.

పీ॥ శే॥ యడవల్లి సర్వబ్రహ్మశాస్త్రిగారు

ఏలూరు-జూను 25: ఏలూరిలో అగ్రహారీకులను పన్నుకట్టువీరులు, సంపన్నులను శ్రీ యడవల్లి సర్వబ్రహ్మశాస్త్రిగారు స్వగృహమున నిన్న ఉదయం స్వర్గస్థులైరి. చనిపోవునప్పటికి వీరి వయస్సు 81 సం॥లు. వీరికి ఇద్దరు కుమారులు, 5 గురు కుమార్తెలు, చాలమంది మనువలు మనుమరాండ్రు వున్నారు. (ఒ. వి)

తిరుపతి: దివాన్ బహదూర్ డా॥ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్, మదరాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు, శుక్రవారము తిరుమలకు వెళ్లివచ్చిరి. ఆ దినము సాయంత్రం శ్రీ ఎ. కన్నయ్యగారు వారి గౌరవార్థం అల్పాహారవిందు చేసిరి. శ్రీ కన్నయ్యగారు మొదలియార్‌గారి సేవను ప్రశంసించుచూ తిరుపతిలో మొదటి తరగతి కళాశాల స్థాపించుటకు తోడ్పడవలయునని కోరిరి. శ్రీ మొదలియార్ గారు మాట్లాడుతూ విశ్వవిద్యాలయము వారు కళాశాల స్థాపించుటను అడ్డుగించరని తెల్పిరి.

నవరణ

23-6-44 తేది రెండవసేలి మొదటి కాలంలో కొంకిమర్ల విశ్వనాథంగారి భార్య అన్నపూర్ణమ్మగారి ప్రకటనలో మూడవపంక్తిలో ముప్పది రూపాయిలు "నగలు" అని పడింది. ముప్పది రూపాయిల "నగదు" అని యుండవలెను. దీనిని పాఠకులు గమనింపవలెను.

నాన్‌కో

రబ్బర్ వర్క్సు, కోయంబత్తూరు.

ముందు జాగ్రత్త పడితే యెంతో ఆదా అవుతుంది.

మీ టైర్లు, కావ్యాసుయొక్క మొదటి పొర బయటపడకముందే, రీబిల్డింగుకు నాన్‌కో రబ్బర్ వర్క్సుకు పంపి జాగ్రత్త చేసుకొనండి.

వేజీ 840 సంపూర్ణభక్తవిజయము వెల 6-0-0

భరతఖండ మంతయు సంచరించి, అనేక తీర్థక్షేత్రములు భక్తులను యోగులను సేవించి జ్ఞానమార్జించినట్టిన్నీ, ఆంధ్ర, ఆంగ్ల, హిందీ, బంగాలీ భాషలలో మహాపండితులైనట్టిన్నీ శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారిది రచించినారు. దళసరికాగితాలు. కాలికో బైండు రు 6-0-0 మందే పంపి బైబుస్టేషన్ పేరు తెలుపునారికి ఖర్చులు మేమే భరించి పుస్తకం పంపెదము. సరస్వతీ పవర్ ప్రెస్ రాజమండ్రి, అని వ్రాసేది.

ఫ్యాక్టరి:— తిరుచినాపల్లి.

పావురంవార్కు వజ్రములు



నాణ్యమైన వస్తువు: సరసమైన ధర.

కోరినవారికి క్యాటలాగు ఉచితము.

జి. బాలకృష్ణనాయుడు అండ్ కో.,

మరాపువ్యాపారము,

బిగ్ బజారు, :: తిరుచినాపల్లి.

పి. యస్. జి. పంపులు



వివిధ రకముల పనులకు వినియోగపడు మేలురకము పంపులు. పి. యస్. జి. పంపులు వేలకొలదిగా ప్రతిదినము వాడబడుచున్నవి. వివరములకు ఈ దిగువ ఎడ్రెసుకు వ్రాయుడు:—

పి ఎస్.జి. & సన్సు చారిటీ ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్, కోయంబత్తూరు.

పండితారాధ్యచరిత్ర

ద్విపదవాఙ్మయములో అద్వితీయమైన ప్రసిద్ధిగదించినది పాల్కురికి సోమనాథుని పండితారాధ్యచరిత్ర. జానతెనుగుసౌందర్యమున కిది ఆటపట్టు. అటువంటి ఉత్తమ గ్రంథమునకు నిర్దుష్టమయిన ప్రచురణ మా 'పండితారాధ్యచరిత్ర.' మూలమందలి విశేషములను, గ్రంథవైశిష్ట్యమును, కవిజీవితగాథలను మూలంద్వారా సమీక్షచేసి శ్రీ దా॥ చిలుకూరి నారాయణరావుగారు బహు శ్రమపడి వ్రాసిన బృహత్పీఠిక మా ప్రచురణ ప్రత్యేకత్వమును ఇనుమడింపజేయుచున్నది. పండితారాధ్యచరిత్రకు ఇటువంటి ఉత్తమోత్తమప్రచురణ 'నభూతో నభవిష్యతి.' నేడే ఒక కాపీ తెప్పించుకొని, చూచి, చదివి, జానతెనుగు నుడికారములను, పలుకుబళ్లను, సౌందర్యమును గ్రహింపుడు.

చక్కని క్యాలికో బైండు. ప్యాకింగు పోస్టేజితో సహా వెల రూ॥ 6-4-0.

ఆంధ్ర గ్రంథమాల: తపాలాపెట్టె 212: మద్రాసు

గనోక్సోల్ అన్నిచోట్ల దొరకును

అన్నిసెగలను అద్భుతముగా తగ్గించును.

ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T., Madras.